జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 103 | హైదరాబాద్, ఫిబ్రవరి 03 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# నేడు రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి భీం దీక్ష

## రాజ్యాంగాన్ని మార్చాలన్న కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం



హైదరాబాద్ : నేడు రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భీం దీక్ష చేసేందుకు సిద్ధం అవుతున్నారు ఆ పార్టీ ముఖ్య నేతలు. రాజ్యాంగాన్ని మార్చాలన్న కేసీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ భీం దీక్ష చేయాలని నిర్ణయం తీసుకున్నారు. గురువారం మండల కేంద్రాల్లో ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు బీజేపీ భీం దీక్ష చేయనున్నారు. హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో 11గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు దీక్ష చేయనున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, రాజాసింగ్ సహా ముఖ్య నేతలు పాల్గొనబోతున్నారు. ఇప్పటికే ఈ విషయంలో సీఎం కేసీఆర్‌పై తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ తెలంగాణ భవన్‌లో నిరసన వ్యక్తం చేసిన ఆయన.. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

# అఖిలేష్ యాదవ్‌పై పోటీ చేయబోం: కాంగ్రెస్



లఖ్‌నవూ: సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సహా ములాయం సోదరుడు శివపాల్ సింగ్ యాదవ్‌పై తమ పార్టీ తరపున అభ్యర్థుల్ని నిలబెట్టలేదని కాంగ్రెస్ పార్టీ నేత సచిన్ పైలట్ చెప్పుకొచ్చారు. అఖిలేష్‌పై అభ్యర్థిని ప్రకటించకపోవడానికి గల కారణాన్ని కూడా ఆయన చెప్పుకొచ్చారు. రాయ్ బరేలి నుంచి సోనియా గాంధీకి వ్యతిరేకంగా ఎస్పీ ఎవరినీ బరిలోకి దించలేదని అందుకే తాము అఖిలేష్, శివపాల్‌పై తమ అభ్యర్థులను దింపడం లేదని ప్రకటించారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్పీతో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఈ ఎన్నికల్లో మాత్రం ఒంటరిగానే బరిలోకి దిగింది. **(మిగతా 2లో..)**



## మమతా బెనర్జీకి ముంబై కోర్టు సమన్లు

ముంబై: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ముంబైలోని మజగావ్ మెట్రోపాలిటన్ కోర్టు సమన్లు జారీ చేసింది. మార్చి 2న తమ ముందు హాజరు కావాలని ఆదేశించింది. ముంబై సిటీకి గత ఏడాది డిసెంబర్‌లో మమతా బెనర్జీ వచ్చినప్పుడు జాతీయ గీతాన్ని అగౌరవపరచారనే ఆరోపణలపై ఈ సమన్లు జారీ అయ్యాయి. మమతాబెనర్జీపై ముంబై బీజేపీ విభాగం కార్యకర్త వివేకానంద గుప్తా కోర్టుకు ఫిర్యాదు చేశారు. ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. మమతమమతా బెనర్జీ ముంబై వచ్చినప్పుడు మహారాష్ట్రలోని అధికార శివసేన, ఎన్సీపీ నేతలను కలిశారు. అనంతరం ఒక కార్యక్రమంలో పాల్గొంటూ సగం జాతీయ గీత ఆలపించి మధ్యలో వెళ్లిపోయారని, జాతీయ గీతాన్ని ఎప్పుడు ఆలపించినా ఆడియెన్స్ లేచినిలబడి గౌరవం చాటుకోవాలని 2015లో హెూం మంత్రి శాఖ ఇచ్చిన ఉత్తర్వులను మమతా బెనర్జీ ఉల్లంఘించారని తన ఫిర్యాదులో గుప్తా పేర్కొన్నారు. **(మిగతా 2లో..)**

# పద్మశ్రీ రామచంద్రయ్యకు రూ. కోటి రివార్డు ప్రకటించిన కేసీఆర్

**డోలు వాయిద్య కళ అభివృద్ధికి రామచంద్రయ్య ఎనలేని కృషి చేశాడన్న కేసీఆర్**



హైదరాబాద్ : పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన డోలు వాయిద్య కళాకారుడు సకిని రామచంద్రయ్యకు సీఎం కేసీఆర్ రూ. కోటి రివార్డు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం రామచంద్రయ్యకు ఇటీవల పద్మశ్రీ అవార్డును ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రామచంద్రయ్య సీఎం కేసీఆర్ ను ప్రగతి భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామచంద్రయ్యను సన్మానించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.కోటి రివార్డును ప్రకటించారు. అలాగే రామచంద్రయ్య సొంత జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఇంటి స్థలం కూడా ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రామచంద్రయ్య డోలు వాయిద్య కళ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ముఖ్యమంత్రి కేసీఆర్ కొనియాడారు.

# హైదరాబాద్ ట్రాఫిక్ జంక్షన్లలో భారీ మార్పులు..



హైదరాబాద్ : హైదరాబాద్ ట్రాఫిక్ జంక్షన్లలో భారీ మార్పులు చేస్తున్నట్లు ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్ తెలిపారు. పలు జంక్షన్ల వద్ద రాకపోకలపై త్వరలో ఆంక్షలు విధించడం జరుగుతుందన్నారు. భాగ్యనగరం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో.. నగరంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా సిగ్నల్ ఫ్రీ సిటీగా చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే రద్దీ జంక్షన్ల వద్ద ఫ్రీ లెఫ్ట్‌ను పెట్టే యోచన చేస్తున్నారు ట్రాఫిక్ పోలీసులు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, లంగర్‌హౌజ్, నానల్ నగర్, రవీంద్రభారతి, కంట్రోల్ రూమ్‌తో పాటు పలు జంక్షన్లలో మార్పులు చేయనున్నట్లు రంగనాథ్ తెలిపారు. మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు వాహనాలన్నింటినీ నేరుగా.. పంజాగుట్టకు అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. అలాగే ఫిల్మ్‌నగర్ నుంచి రోడ్డు నెంబర్ 10 వైపు వెళ్లే వాహనాలన్నింటినీ.. జూబ్లీహిల్స్ చెక్ పోస్టు నుంచి ఫ్రీ లెఫ్ట్ ఇచ్చి మళ్లించనున్నారు. **(మిగతా 2లో..)**

# చిన్నమ్మతో రాములమ్మ భేటీ..

**తమిళనాడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్**



చెన్నై: సీనియర్ సినీ నటి, మాజీ ఎంపీ విజయశాంతి బుధవారం జయలలిత సన్నిహితురాలు అన్నాడీఎంకే మాజీ అధినేత్రి వీకే శశికళతో భేటీ అయ్యారు. శశికళ స్వగృహంలో రాములమ్మ .. చిన్నమ్మను కలిశారు. తమిళనాడులో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా వీరిద్దరి తాజా కలకయిక మరోమారు ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరువురు తాజా రాజకీయ పరిస్థితిపై చర్చించినట్లు టాక్ వినిపిస్తోంది. తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత అంటే విజయశాంతికి మొదటి నుంచి అభిమానం ఉంది. తాను రాజకీయాల్లోకి రావడానికి జయలలితే రోల్ మోడల్ అని చాలా సార్లు చెప్పారు. ఇక శశికళతో విజయశాంతికి చాలా సన్నిహిత సంబంధాలున్న విషయం తెలిసిందే. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో శశికళ అగ్రహార జైలులో శిక్ష అనుభవిస్తున్న సమయంలో విజయశాంతి కలిశారు. అంతేకాదు.. జయలలిత అనారోగ్యంతో ఉన్న సమయంలో శశికళ తమిళనాడుకి సీఎం అయితే బాగుంటుంది అని వ్యాఖ్యానించారు కూడా ఇక ఆర్కేనగర్‌కు జరిగిన ఉప ఎన్నికల్లో శశికళ బంధువు దినకరన్‌కు మద్దతుగా విజయశాంతి ప్రచారం కూడా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇక విజయశాంతికి తమిళనాడుకి ప్రత్యేక అనుబంధం కూడా ఉంది. తమిళ సినిమాతోనే వెండి తెరపై అడుగు పెట్టిన రావులమ్మ.. టాలీవుడ్ లో హీరో రేంజ్ లో పేరు తెచ్చుకున్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం.. తల్లి తెలంగాణ పేరుతో ఒక పార్టీని కూడా పెట్టారు. కాలక్రమంలో ఆ ఆపార్టీని టిఆర్ఎస్ లో విలీనం చేశారు. ప్రస్తుతం బీజేపీ లో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో చిన్నమ్మతో రాములమ్మ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.

# భారతదేశాన్ని రెండు భారతదేశాలుగా వర్ణించారు: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: భారతదేశాన్ని రెండు భారతదేశాలుగా వర్ణించారు కాంగ్రెస్ పార్టీ కీలక నేత రాహుల్ గాంధీ. ఒకటి ధనవంతుల దేశం కాగా మరొకటి పేదల దేశమని, అయితే ఈ రెండు దేశాల మధ్య విభజన నానాటికీ పెరుగుతోందని ఆయన అన్నారు. బుధవారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో రాహుల్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "మనకు రెండు భారతదేశాలు ఉన్నాయి. ఒకటి పూర్తిగా ధనవంతుల భారతదేశం. వీరికి వాస్తవానికి ప్రభుత్వం నుంచి నీటి సదుపాయం, విద్యుత్ సదుపాయం, ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం లేదు. వాళ్ల దగ్గర చాలా డబ్బు ఉంటుంది. అధికారం కూడా ఉంటుంది. కానీ ప్రభుత్వం నుంచి వీరికి అన్ని సదుపాయాలు అందుతున్నాయి. వాస్తవానికి ప్రభుత్వమే వారి కోసం పని చేస్తోంది. ఇంకొక భారతదేశం పూర్తిగా పేద ప్రజలది. వీరికి ప్రభుత్వం నుంచి ఆపన్న హస్తం అందాలి. కానీ వీరి గురించి ప్రభుత్వం ఆలోచించడం లేదు.



స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్
www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్ధే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేద్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్‌ను అందించడం.
14. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రాడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్
www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

## రాజ్యాంగాన్ని కించపరిస్తే సహించేదిలేదు

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాలు



వికారాబాద్ బ్యూరో 02 ఫిబ్రవరి ప్రజాపాలన : ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీలకు ఏకైక ఆయుధం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమని దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా అధ్యక్షుడు రవీందర్, స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు కొత్తగడి రవీందర్ లు సంయుక్తంగా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బిజెఆర్ కూడలి నుండి రైల్వే స్టేషన్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వరకు దీప జ్యోతుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి, కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా సిఎం కేసీఆర్ వ్యాఖ్యలు దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగమే ప్రపంచ రాజకీయాలకు దిక్సూచిగా ఏర్పడిందని పేర్కొన్నారు. రాజ్యాంగం మార్చడం వేరు సవరణలు చేయడం వేరని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం అని చెప్పారు. దేశంలో బతకాలంటే భారత రాజ్యాంగాన్ని గౌరవించి దానికి అనుగుణంగా మసలు కోవాలని సూచించారు. సిఎం కెసిఆర్ బేషరతుగా భారతదేశ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ పరిపాలనా విధానాన్ని పకడ్బందీగా సక్రమంగా అమలు పరిచే మార్గదర్శి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత శక్తి ప్రోగ్రాం, స్వేరోస్, బిఎస్పి తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేసేదే టీఆర్ఎస్ ప్రభుత్వం: కేటీఆర్



మేడిపల్లి, ఫిబ్రవరి2 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజలకు మేలు చేస్తాం కానీ కీడు మాత్రం టీఆర్ఎస్ ప్రభుత్వం చేయదని మున్సిపల్, ఐటి శాఖ మంత్రివర్యులు కేటీఆర్ పేర్కొన్నారు. పీర్జాదిగూడ, బోడుప్పల్లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు కేటీఆర్, చామకూర మల్లారెడ్డి పాల్గొని మేయర్లు జక్కా వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్లు కుర్ర శివ కుమార్ గౌడ్, కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేటర్లు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రివర్యులు కేటీఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎనిమిది ఏళ్లలో ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. మహమ్మారి కరోనా కాలంలో పోలీసులు, పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలను కొనియాడుతూ కరోనా కష్టకాలంలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను కొనసాగించారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్నాయని అన్నారు. 58,59 జీవోలను అమలు చేస్తామని తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న గ్రామాలకు మంచినీళ్లు అందిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని అన్నారు. 62సర్వే నెం.లో అసైన్ ల్యాండ్ భూముల రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. సాయిప్రియ నగర్ కాలనీ చుట్టు వేసిన కంచ్ తీయమని ఆదేశించారు.పీర్జాదిగూడ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లను కేటీఆర్ అభినందించారు. రాష్ట్రంలో అన్ని కార్పొరేషన్ల కన్నా పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్లు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయని మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. అంతకు ముందు మంత్రివర్యులు కేటీఆర్, చామకూర మల్లారెడ్డి చేతులమీదుగా 110 కోట్ల ప్రభుత్వ వ్యయంతో జంట కార్పొరేషన్ల భారీ వరద నీటి నాళా పనుల శంకుస్థాపన చెంగిచెర్ల చింతల చెరువు చౌరస్తా వద్ద చేశారు. అనంతరం పీర్జాదిగూడ కార్పొరేషన్ 1వ డివిజన్లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల కోసం 3 కోట్ల వ్యయంతో అత్యున్నత సుందరముగా తీర్చిదిద్దిన వైకుంఠధామంను ప్రారంభించడంతో పాటు 3వ డివిజన్లో చెత్త శుద్ధీకరణ ప్లాంటును, 26 లక్షల వ్యయంతో ఉప్పల్ నల్లచెరువు పీర్జాదిగూడ కమాన్ నుండి పర్వతాపూర్ వరకు నాలుగు లైన్ల బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి, ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, జెడ్పిటిసి మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సాంసన్, రాచకొండ సీపీ మహేష్ భగవత్, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, జంట కార్పొరేషన్ల కమిషనర్లు, కార్పొరేషన్ల అధ్యక్షులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలేష్ యాదవ్‌పై పోటీ చేయబోం: కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఎస్పీపై పోటీకి దిగినప్పటికీ ఎస్పీ అధినేతపై పోటీకి దూరంగా ఉండడం విశేషం.అఖిలేష్ యాదవ్ ఖర్హాల్ అసెంబ్లీ నియోజకవర్గం బరిలోకి దిగబోతున్నారు. ఇక ప్రగతిశీల్ సమాజ్‌వాదీ పార్టీ అధినేత శివపాల్ సింగ్ యాదవ్ జశ్వంత్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగనున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల్ని నిలబెట్టలేదట. 2004, 2009, 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీకి వ్యతిరేకంగా ఎస్పీ అభ్యర్థుల్ని నిలబెట్టలేదని, అందుకే తాము కూడా ఎస్పీ అధినేతపై అభ్యర్థిని నిలబెట్టబోమని పైలట్ వివరించారు.

## హైదరాబాద్ ట్రాఫిక్ జంక్షన్లలో భారీ మార్పులు..

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో సక్సెస్ అయింది ఫ్రీలెఫ్ట్ విధానం. ఆర్టీసీ క్రాస్ రోడ్డు జంక్షన్ల మాదిరిగానే అన్నింటినీ తయారు చేసే యోచనలో ఉన్నట్లు తెలిపారు రంగనాథ్. వాహనాలు జంక్షన్ల వద్ద నిలిచిపోకుండా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రద్దీతో వాహనదారుల ఇక్కట్లు పడుతున్నట్లు గుర్తించామని, రద్దీగా ఉండే జంక్షన్ల మార్పులపై ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వారం రోజుల్లో రద్దీ జంక్షన్ల వద్ద ట్రయల్స్ నిర్వహిస్తామని చెప్పారు ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్.

## కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకం ఎంతో గొప్పది



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : కళ్యాణ లక్ష్మి పథకం ప్రవేశ పెట్టడం ద్వారా నిరుపేదలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇవ్వాళ జరుగుతున్నాయని కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకం ఎంతో గొప్పదని వికారాబాద్ రంగారెడ్డి ఎమ్మెల్సీ డాక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు కెసిఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా అనేకమంది చేసుకొని ఉన్నారని చెప్పారు అనేకమంది వాళ్లు చేసుకుని సుఖంగా ఉండాలని చెప్పారు అనేకమంది పెళ్లిళ్లు చేసుకొని ఉండాలని చెప్పారు 30 కోట్ల 33 లక్షల రూపాయలతో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు శాసనసభ్యులు రోహిత్ రెడ్డి చెప్పారు పాండు లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఎంతోమంది సుఖశాంతులతో ఉండాలని కార్యక్రమం ద్వారా కూడా అనేకమంది కెసిఆర్ ప్రవేశపెడుతున్న పథకాల ద్వారా అనేక మంది సుఖశాంతులతో ఉండాలని కోరారు దళిత బంధు పథకం కూడా ఎంతో గొప్పది అని చెప్పారు అనంతరం తాసిల్దార్ అప్పలనాయుడు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్ మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ టిఆర్ఎస్ నాయకుడు నయుం తదితరులు పాల్గొన్నారు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ముడుపుల వలయంలో మధిర మున్సిపాలిటీ

అవినీతిలో మున్సిపల్ చైర్ పర్సన్ కి జడ్పీ చైర్మన్కి వాటా ఉందిమధిర మున్సిపాలిటీ అక్రమాలపై విచారణ చేపట్టాలిమధిర మున్సిపాలిటీలో పర్యటించే హక్కు కమల్ రాజుకి లేదులివిలేఖర్ల సమావేశంలో కాంగ్రెస్ నేతలుమధిర ఫిబ్రవరి 2 ప్రజా పాలన ప్రతినిధిమధిర మున్సిపాలిటీ ప్రజలు మండల కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ ఆక్రమణపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ డిమాండ్ చేశారు. బుధవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ అవినీతిలో మధిర మున్సిపల్ చైర్మన్ కి జిల్లా పరిషత్ చైర్మన్ కి వాటాలు ఉన్నాయన్నారు. నైతికత విలువలు గురించి మాట్లాడే కమల్ రాజు మధిర మున్సిపాలిటీలో ఏ హోదాలో పర్యటిస్తారని వారు ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మధిర మున్సిపాలిటీలో జరిగే అవినీతి పై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## రావినూతల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్





బోనకల్లు ఫిబ్రవరి 2 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల ప్రాథమిక పాఠశాల నందు మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచి కొమ్మినేని ఉపేందర్ మరియు ఉప సర్పంచ్ బోయినపల్లి కొండలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో పాటు సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ కలిసి ఇ భోజనం చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు తప్పనిసరిగా మాస్కు ధరించి విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాక్సినేషన్ రెండో డోస్ టీకాలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరా జ్యోతి, చింతమనేని వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ బోయినపల్లి కొండలు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వేతన జీవులకు ఊరట లేని బడ్జెట్ విద్యారంగానికీ నిరాశాజనకం :టిఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల కమిటీ



బోనకల్, ఫిబ్రవరి 2 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన 2022-23 బడ్జెట్ ఉద్యోగవర్గాలకు ఏమాత్రం ఊరట కలిగించలేదు. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచుతారని భారీగా ఆశలు పెట్టుకున్న వేతన జీవులు తీవ్ర నిరాశకు లోనయ్యారని టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ తెలియజేశారు. ఆదాయపు పన్ను శ్లాబులను, పొదుపు మొత్తాలపై ఇచ్చే రాయితీలను యదాతథంగా కొనసాగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. 2013లో ప్రతిపక్షంలో ఉన్న బిజెపి ఆదాయపు పన్ను పరిమితిని ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేసింది. అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా పన్ను మినహాయింపు ఆదాయం పరిమితిని ఏమాత్రం పెంచలేదు. సిపిఎస్/ ఎన్ పిఎస్ చందా మొత్తం 10% బదులు 14% కు పెంచుతున్నట్లు ప్రకటించటం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏమాత్రం ప్రయోజనం కలిగించదని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ.రాంబాబు, బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ స్పష్టం చేశారు.కేవలం డిజిటల్ యూనివర్సిటీ ఏర్పాటు, 200 టివి చానల్స్ ఏర్పాటు మినహా విద్యారంగంలో నూతన పథకాలు కానీ అదనపు కెటాయింపులు కానీ లేకపోవటం పట్ల టిఎస్ యుటిఎఫ్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బి.ప్రీతం, మండల కోశాధికారి పి. పుల్లారావు, ఉపాధ్యక్షులు కంభం రమేష్,, కార్యదర్శులు యం సి ఆర్ చంద్ర ప్రసాద్, కే అనిల్ కుమార్, పి.గోపాల్ రావు, కే శ్రీనివాసరావు,, పీ, నరసింహారావు, కే.సౌ భాగ్యలక్ష్మి, టి లక్ష్మి,ఎం నారాయణ, వి మురళి తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చి కేసీఆర్ రాయాలని చూస్తే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఏకమై ముఖ్యమంత్రి పీఠాన్ని కదిలిస్తా మని హెచ్చరిస్తున్నాం



ఇబ్రహీంపట్నం పిబ్రవరి తేదీ 2 ప్రజాపాలన ప్రతినిధి :ఆరోజు భారత రాజ్యాంగం బాబాసాహెబ్ అంబేద్కర్ రాకపోయి ఉంటే గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ల నుండి మొదలుకొని భారతదేశాన్ని పాలించే ప్రధాని రాష్ట్రపతి మరియు న్యాయవాదులు ఐక్యరాజ్యసమితి వ్యవస్థ మరియు ఐక్యరాజ్యసమితిలో భారతదేశం యొక్క స్థానం ఎక్కడుంనో కెసిఆర్ ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరవాలని హెచ్చరిస్తున్నారు రేపు ఈ రాష్ట్రాన్ని దేశాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఎదుగుతారని భయపడుతుందని కెసిఆర్ ఈరోజు ప్రపంచంలోని రాజ్యాంగంలోని భారత రాజ్యాంగం చాలా గొప్పది దీని డీ కొట్టేది లేదనిఎక్కడ కనిపించలేదని ఒకవేళ ప్రపంచంలోని అన్ని దేశాల భారత రాజ్యాంగం అడాప్ట్ చేసినట్లయితే కేవలం అయిదు సంవత్సరాల్లో ప్రపంచంలోని మొత్తం పేదరికం ఆ విద్య ఉద్యోగాలు మరియు ఉగ్రవాదం శాశ్వతంగా అంతరించి పోతుందని ఐక్యరాజ్యసమితి సెక్రటేరియల్ జనరల్. అంటేనియా. గుటేరెస్. చెప్తున్నావ్ భారతదేశంలో లో కులగజ్జి అగ్రవర్ణాల అహంకారంతో ఈవిధంగా మాట్లాడటం సబబు కాదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు భారత రాజ్యాంగం ఆధారంగా ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్ర ఏర్పాటు చేయడం జరిగింది. మతిభ్రమించిన కేసీఆర్ రాజ్యాంగం ద్వారానే ఎంపిక అయిన అని ఆ రోజు ప్రమాణం చేసి మర్చిపోయినవా రాజ్యాంగం ద్రోహి అని ఆయన అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళితులకు ముఖ్యమంత్రి ని చేస్తానని మాట తప్పిన కేసీఆర్ నీ నీతీ ఎక్కడ పోయింది నీవు మాట మార్చావని కాకుండా రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి మంత్రి పదవి దళితులకు ఇచ్చినట్టే ఇచ్చి దళితులకు అన్యాయం చేశారని ప్రశ్నించారు రైతులు పండించిన పంట కొనుగోలు చేయలేని నీవు యువతకు ఉపాధి కల్పించలేని ఉద్యోగాలు ఇవ్వలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో దుస్థితి ఏర్పడిందని వారు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత దిగజారుడు ప్రభుత్వం ప్రపంచంలో ఎక్కడ కనిపించిన లేవు రాజ్యాంగం గురించి మాట్లాడితే భారత రాజ్యాంగంకాదు మార్చాల్సింది నిన్ను మారిస్తే తెలంగాణ కు పట్టిన దరిద్రం పోతుందని వారు తెలిపారు. భారత రాజ్యాంగం విషయానికి ఏ పార్టీ గాని వ్యక్తి గాని విశ్వం ఇస్తే హాని తలపెట్టే ఎవరైనా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లాటి రవీందర్ సవాల్ విసిరారు.

## ఇసుక రీచ్ సరిహద్దు వివాదం పరిష్కారం చేయండి: సర్పంచ్ కేతినేని ఇందు



బోనకల్, ఫిబ్రవరి 2 ప్రజా పాలన ప్రతినిధి:మధిర మండలం నక్కలగరుబు-బోనకల్ మండలం మోటమర్రి గ్రామాల మధ్య ఇసుక రీచ్ సరిహద్దుల వివాదం సమస్యగా మారింది.ఇరు గ్రామాల సరిహద్దులో చోటుచేసుకున్న సమస్య ఇప్పుడు అధికారుల దాకా వెళ్లింది. రెండు గ్రామాల మధ్య పారుతున్న వైరా నది లో ఇసుక లభిస్తోంది. ఈ నదిలో రెండు గ్రామాల సంబంధించి ఎవరి పరిధిలో వారికి హక్కులు ఉన్నాయి. అయితే మధిర మండలం నక్కలగరుబు ఇసుక రీచ్ కి ఇచ్చిన కూపనలతో మోటమర్రి రీచ్ కు వచ్చి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని మోటమర్రి సర్పంచ్ కేతినేని ఇందు తెలిపారు.దీనిపై ఇరు గ్రామాల మధ్య వివాదం చోటు చేసుకుంటుంది..కావున ఈ సరిహద్దు సమస్యను రీ సర్వే చేసి పరిష్కరించాలని మధిర తహసీల్దార్ రాజేష్ కు వినతిపత్రం అందజేశారు. ఇదే సమస్యపై బోనకల్ తహసీల్దార్ రాధికాకు కూడా వినతిపత్రం అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు.

## ఘనంగా అలరించిన ఏసుక్రీస్తు ఊరేగింపు



ఎర్రుపాలెం ఫిబ్రవరి 2 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని అయ్యవారి గూడెం లోని రక్షణ గిరి పుణ్యక్షేత్ర తిరునాళ్ళలో భాగంగా రెండవ రోజు జరిగిన ఊరేగింపు భక్తులను ఎంతో అలరించింది గ్రామ పురవీధులలో గుండా సాగిన ఏసుక్రీస్తు తేరు ఊరేగింపు సాయంత్రం ఐదు గంటల నుండి 8 గంటల వరకు జరిగింది. భక్తులందరూ కొబ్బరికాయలు కొవ్వొత్తులు కానుకలు సమర్పించగా క్రైస్తవ మత గురువులైన ఫాదర్ లు వారిని దీవించి ఆశీర్వదించినారు. తదనంతరం ఖమ్మం, కృష్ణ జిల్లాల స్థాయిలో గ్రూప్ డాన్స్ పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. రేపు జరిగే రక్షణ గిరి పండుగ పూజలు భక్తులందరూ పాల్గొని దేవుని దర్శించుకుని ఏసు క్రీస్తు యొక్క దీవెనలు పొందాలని డైరెక్టర్ ఫాదర్ ఐజాక్ సూరేపల్లి కోరారు. విచ్చేసినటువంటి భక్తులందరికీ కోవిడ్ నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, పుణ్యక్షేత్ర కమిటీ పెద్దలు రక్షణ గిరి యూత్ వారు చురుకుగా పనిచేస్తున్నారని, కొండపై రేపు సాయంత్రం 5 గంటల నుండి ప్రార్థనలు పూజలు అనేకమంది గురువులు నిర్వహించే భక్తులను ఆశీర్వదిస్తారని డైరెక్టర్ ఫాదర్ ఐజాక్ తెలిపారు. పూజ అనంతరం భక్తులందరికీ గ్రామ సర్పంచ్ గోస్ రామారావు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. ఇంకా కోలాటం డప్పు విన్యాసాలతో ఘనంగా ఊరేగింపు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## బీజేపీ పార్టీ నుండి బిఎస్పి లో చేరికలు




కాగజ్ నగర్ ఫిబ్రవరి 2 ప్రజా పాలన ప్రతినిధి : బెజ్జుర్ మండలంలోని తదితర గ్రామాల నుండి సిడం సంతోష్ ఆధ్వర్యంలో యువకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి హైదరాబాద్ లో బి.ఎస్.పి.పార్టీ రాష్ట్ర కార్యాలయంలో %దీూ% రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ డా. %=ూ% ప్రవీణ్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్ఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు సైనికుడిలా పనిచేయాలని ఆయన అన్నారు. అనంతరం %దీూ% పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆర్షద్ హుస్సేన్ మాట్లాడుతూ బీసీ,ఎస్సి, ఎస్టీ, మైనారిటీలు అగ్రవర్ణ పేదలు ఏకమై బహుజన రాజ్యం స్థాపించుకుని పేదవర్గాల పాలనతో అందరి బతుకుల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ అక్షరం, ఆరోగ్యం, ఆర్థిక రంగాలలో అభివృద్ధి సాధించడానికి సిర్పూర్ నియోజకవర్గంలో గెలిచే విధంగా బహుజనులంతా ఏకతాటిపై వస్తున్నారు అని అన్నారు.గడప గడపకు %దీూ% జెండాను తీసుకువెళ్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దుర్గం శంకర్,సిర్పూర్ నియోజకవర్గ మహిళ కన్వీనర్ సిడం జ్యోతి, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి కనక ప్రభాకర్, చింతల మానే పల్లి మండల అధ్యక్షులు గోమాసలాంచు, ఇగురపు వెంకటేష్ పాల్గొన్నారు.

## నేను గ్రామ సర్పంచ్ కుమారున్ని ఏమైనా చేస్తా...!

### వెల్చాల్ గ్రామంలోని ఊట చెరువు కబ్జా గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్న సర్పంచ్ లక్ష్మి కుమారుడు మాచిరెడ్డి మధుసూదన్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 02 ఫిబ్రవరి ప్రజాపాలన : గ్రామంలోని గ్రామకంఠం, ఊట చెరువు ప్రభుత్వ భూమి ఖాళీగా కనిపిస్తే చాలు కబ్జా కోరల్లో చిక్కుకుంటుంది. ఎన్నికల్లో రాజకీయ పదవి దక్కించుకుంటే గ్రామంలో ఏ భూమినైనా కబ్జా చేయొచ్చనే ధీమా వస్తుందని భావిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మోమిన్పేట్ మండలం పరిధిలోని వెల్చాల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మాచిరెడ్డి లక్ష్మి కుమారుడు మాచిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఊట చెరువును కబ్జా చేసి గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని గ్రామ ప్రజలు నీటిపారుదల శాఖ జిల్లా అధికారికి ఫిర్యాదు చేశారు. గ్రామంలోని మత్స్యకారులు ఊట చెరువులో చేపలు పెంచి జీవనోపాధి పొందుతున్నామని వివరించారు. మత్స్యకారుల జీవనోపాధిని కొల్లగొట్టేందుకే ఊట చెరువును కబ్జా చేశాడని ఆరోపించారు. ఊట చెరువు ఎందుకు కబ్జా చేస్తున్నావని వెల్చాల్ గ్రామ సర్పంచ్ మాచిరెడ్డి లక్ష్మి కుమారుడు మాచిరెడ్డి మధుసూదన్ రెడ్డిని గ్రామస్థులు ప్రశ్నించగా నేను సర్పంచ్ కుమారున్ని ఏమైనా చేస్తా ఏదైనా ఆక్రమిస్తా ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని బెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు నీటి పారుదల శాఖ అధికారులు మత్స్యశాఖ అధికారులు వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. నీటిపారుదల శాఖ అధికారికి ఫిర్యాదు చేసిన వారిలో మత్స్యకారులు గ్రామస్తులు పెంటయ్య బాల్రాజ్ నర్సింలు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో 30 పోలీస్ ఆక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 02 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో శాంతిభద్రతల దృశ్య, ప్రశాంతతను పెంపొందించేందుకు ఫిబ్రవరి 28 వరకు జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ కే సురేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ 30 పోలీస్ ఆర్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎలాంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు, జరుప రాదన్నారు. నిషేధిత ఆయుధాలైన కత్తులు, కర్రలు,చాకులు, తుపాకులు, పేలుడు, పదార్థాలు, ఏలాంటి ఆయుధాలను వాడ రాదన్నారు. పైన తెలిపిన నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు, మిలటరీ అధికారులకు, హెూంగార్డులకు, అంత్యక్రియ ఊరేగింపులకు, మినహాయింపు వచ్చిందన్నారు. పోలీస్ ఆప్స్ అమల్లో ఉన్నందున జిల్లా ప్రజలందరూ ప్రశాంతతను పెంపొందించేందుకు పోలీస్ అధికారులకు సహకరించాలని జిల్లా ఎస్పి కోరారు.

## దేశ రాజ్యాంగం పట్ల చేసిన అహంకార వ్యాక్యాలు కేసిఆర్ మాటలు వేనక్కి తీసుకోవాలి



జన్నారం రూరల్ పిబ్రవరి 02 ప్రజాపాలన:- దేశ రాజ్యాంగం పట్ల చేసిన అహంకార వ్యాఖ్యలు కేసిఆర్ మాటలు వేనంక్కి తీసుకోవాలని అదిలాబాద్ కార్యనిర్వాహక కాంగ్రెస్ అధ్యక్షుడు వెద్మబొజ్జు జన్నారం మండల అధ్యక్షుడు బోర్లకుంట ప్రబుధాస్ తెలిపారు, ఈ సందర్భంగా బుధవారం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పదాలు అహంకారానికి నిదర్శనంగ వుంది అన్నారు, రాజ్యాంగం మార్చాలి అనడం అనేది సరికాదని భారత ప్రజలనే అవమానం పరిచినట్టూ మాటలను వెనుకకు తీసేయాలి. కాంగ్రెస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తూ వెంటనే భారత రాజ్యాంగానికి క్షమాపణ చెప్పాలి. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు రాస్తారోకాలుచేస్తాం , ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ కార్యనిర్వాహక అధ్యక్షులు వెద్మ బొజ్జు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు బోర్లకుంట ప్రభుదాస్, కార్యదర్శి సయ్యద్ ఫసీ ఉల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి జి మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దుమాల్ల రమేష్, ఎం పి టీ సి కరుణాకర్ మండల ప్రచారకార్యదర్శి అజహర్, ఎస్ సి సెల్ అధ్యక్షులు ఇందయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు వసీంపటేల్ సీనియర్ నాయకులు పద్మారావు కిష్టాపూర్ సర్పంచ్ పద్మారావు యూత్ కాంగ్రెస్ యూత్ మండలం. సయ్యద్ ఇమ్రాన్, అబ్దుల్ ముజ్జు ప్రవీణ్,శివ, రోహిదాస్, రాకేష్గౌడ్, మహిపాల్ మాజీ సర్పంచ్ ధర్మునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద దుర్ఘటనలో మరణించిన మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పిన మద్దెల శివ కుమార్!



భద్రాద్రి, కొత్తగూడెం: 29 01 2022 నాడు చంద్రుగొండ వద్ద గల తిప్పన పల్లి లో రోడ్డు ప్రమాదం దుర్ఘటనలో ఐదుగురు నిరుపేద దళిత కూలి మహిళలు మరణించడం ఎంతో విచారకరమని ప్రభుత్వం వెంటనే స్పందించి ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ఒక ఉద్యోగము డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వెంటనే సహాయాన్ని అందించి మంజూరు చేసి ఆ నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుజాతనగర్ వద్ద గల హరిజనవాడ లోని దళిత మృతుల కుటుంబాలనుమద్దెల సందర్శించి స్వర్గీయ శ్రీమతి కత్తి సాయమ్మ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పి వారికి ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేంత వరకు తాము కూడా వారికి అండగా నిలబడతామని హామీ ఇచ్చారు అక్కడి నుండి కలెక్టర్ ఆఫీస్ లోనిజిల్లా రెవెన్యూ అధికారి తోనూ డీఎస్పీ గారి తోను మద్దెల ఫోన్లో మాట్లాడి ఈ కేసు వివరాలను తెలుసుకొని కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు అంతేగాక వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ప్రజాప్రతినిధులతో కూడా మాట్లాడి వారందరూ కూడా పార్టీలకతీతంగా ముందుకు వచ్చి ఈ బాధిత కుటుంబాలకున్యాయం జరిగేంత వరకు అండగా నిలవాలని మద్దెల అభ్యర్థించారు అనంతరం బేతనియ చర్చి నుండి విచ్చేసిన దైవజనులు మరియు పెద్దలు వారిని ఓదార్చి ప్రార్థనలు జరిపించారు. ఈ ఓదార్పు కార్యక్రమంలో మద్దెల తో పాటు దళిత మహిళా నాయకురాలు శ్రీమతి కనుకుంట్ల నిర్మల బేతనియ చర్చి నుండి దైవజనులు బ్రదర్ కె డేవిడ్ సంఘ పెద్దలు సిద్దెల అ కుల బి ఫి నే హాసు బ్రదర్ డేవిడ్ టై టస్ స్టీవెన్ ఎఫ్ రా యాం కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్లు పూర్ణ సరిత రాజు మోషే తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చాలన్న కేసీఆర్ ముఖ్యమంత్రి పదవికి అనర్హుడు : ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్





హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :భారత రాజ్యాంగాన్ని మార్చాలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ చీఫ్ కో ఆర్డినేటర్, మాజీ ఐపీఎస్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన అనంతరం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ లాంటి నాయకుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని బహుజనులకు పిలుపునిచ్చారు. నిన్న ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగంపై చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఉన్నాయన్నారు. ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగానే రాజ్యాంగం రూపొందిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఆస్తులు , కమిషన్ల పెంచుకునేందుకే రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారుఅంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని , ఆ తరువాతే ఆయన ముఖ్యమంత్రి అయిన విషయాన్ని మరిచిపోయారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ యావత్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని,అప్పటి వరకు ఆయన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. భారత రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ ఏర్పడిందని, భారత రాజ్యాంగాన్ని ఎందుకు మార్చాలో దేశ ప్రజలకు కేసీఆర్ చెప్పాలన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనడం ద్వారా అంబేద్కర్, పూలే లాంటి వారి త్యాగాలను అవమాన పరిచిన కేసీఆర్ ముఖ్యమంత్రి పదవికి అనర్హుడన్నారు. కాళేశ్వరం లో లక్ష 15 వేల కోట్ల రూపాయలు ఒకటే కంపెనీకి ఇచ్చి తిరిగి దొడ్డిదారిన కేసీఆర్ సంపాదిస్తున్నాడని,ఒక ఐ ఏ ఎస్ అధికారి ఇంట్లో ఒక కార్యక్రమానికి మెగా సంస్థ 50 లక్షల రూపాయలు ఇచ్చారన్నారు. కొన్ని జీవోలు రహస్యంగా తీసుకు రావడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రగతిభవన్ కి ఎవరినీ రానివ్వడం లేదని,పేదలకు చెందాల్సినలక్షలాది ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని మీకు సంబంధించిన వాళ్ళకి కట్టబెట్టడానికా రాజ్యాంగాన్ని మార్చాలంటున్నారని అన్నారు. బీజేపీ బాహాటంగా మైనారిటీలపై వ్యతిరేకతను తెలియజేసిందని,రాజ్యాంగం పవిత్రమైనదని,రాజ్యాంగాన్ని సవరించాల్సి వచ్చినపుడు చట్టసభల ద్వారా మారుస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలంతా ఏకమై రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ఇటువంటి బాధ్యతరహితమైన ప్రకటనలు మానుకొని అంబేద్కర్ విగ్రహం దగ్గరికి వచ్చి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని,కేసీఆర్ క్షమాపణ చెప్పేవరకు రాష్ట్రవ్యాప్తంగా బీఎస్పీ తరపున ఆందోళనలు నిర్వహిస్తునే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలంగాణ రాష్ట్ర బి ఎస్ పి అధ్యక్షుడు మంద ప్రభాకర్ ,పలువురు బి ఎస్ పి నాయకులు, బహుజన నాయకులు పాల్గొన్నారు.

## అంతరాయం లేకుండా త్రాగునీరు అందించాలి: జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 2, ప్రజాపాలన : జిల్లాలోని ప్రజల నివాసాలకు అంతరాయం లేకుండా త్రాగునీరు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, పంచాయతీరాజ్ ఈ. ఈ. ప్రకాష్ జాదవ్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈ.ఈ. మధుసూదన్తో కలిసి పంచాయతీరాజ్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నివాసానికి శుద్ధజలం అందించేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ క్రమంలో ఎలాంటి అంతరాయం లేకుండా త్రాగునీరు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలైన కల్వర్టులు, వంతెనలు, రహదారి వెడల్పు పనులు, మురుగుకాలువల నిర్మాణాలతో పాటు ఇతరత్రా పనుల కారణంగా దండేపల్లి, నస్పూర్, కోటపల్లి, వేమనపల్లి, చెన్నూర్ ప్రాంతాలలో మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీటిని సరఫరా చేసే పైప్ లైన్లు దెబ్బతిన్నాయని తెలిపారు. పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు శాఖల అధికారులు, మిషన్ భగీరథ పథకం అధికారుల సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పరిశీలించి యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి ప్రజలకు త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ డి.ఈ.లు, ఏ.ఈ.లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై కేసీఆర్ వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేసిన ఆర్పిఐ



లింగాపూర్ : రాజ్యాంగాన్ని రద్దు చేయాలని వ్యాఖ్యనించిన కెసిఆర్ కుట్ర లకు వ్యతిరేకంగా లింగాపూర్ లో నీ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకుడు వాగ్మరే అభిషేక్ మాట్లాడుతూ గద్దె దించాలి సింది కెసిఆర్ ను రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఆ రాజ్యాంగ బద్ధంగానే వీడు ముఖ్యమంత్రి అయ్యాడు. వీటితో పాటు కొడుకు కూతురు అల్లుడు తో సహా అందరూ రాజభోగాలు అనుభవిస్తూ కూడా రాజ్యాంగాన్ని అవమానిస్తారా. ఇంకా ఇలాంటి రాజ్యంగ ద్రోహులు నాయకులను సమర్థిస్తూ వారి పార్టీ లో పనిచేస్తున్న నాయకుల్లారా. ఇప్పటికైనా తెలుసుకోండి. టిఆర్ఎస్ కెసిఆర్ లేదంటే మీరు కూడా సమాజ ద్రోహులుగా మిగిలిపోతారు? దొరలు పాడేసే ఎంగిలి ఎంగిలి మేతుకు కోసం ఆత్మగౌరవం చంపుకోకండి. రాజ్యాధికారం కోసం పోరాడండి. రాజ్యాంగం దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు ఇచ్చింది. అన్ని కులాలకు మతాలకు సకళ జీవరాశులకు రక్షణ కల్పించింది. వృద్ధులకు పిల్లలకు మహిళలకు భద్రత కల్పించింది. మహెూన్నత న్యాయశాస్త్రం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న ఇలాంటి చేత నాయకులను వారి ప్రభుత్వాల్ని మార్చేద్దాం. భారత రాజ్యంగా ద్వారా బ్రతుకుతున్న ఎస్. సి. ఎస్.టి. బిసి .మైనార్టీ. ఉద్యోగులు విద్యావంతులు ప్రజలార ఆలోచించండి. ఈ భారత రాజ్యాంగం కెసిఆర్ ను ఎమ్మెల్యే చేసింది. అసెంబ్లీకి డిప్యూటీ స్పీకర్ ను చేసింది. ఈ భారత్ రాజ్యాంగం నిన్ను లోక్ సభ సభ్యుడు చేసింది. కేంద్రంలో నిన్ను మంత్రిని చేసింది. ఈ భారత రాజ్యాంగం తెలంగాణ సహకారం కోసం ఉద్యమాలు చేయడానికి హక్కులు కల్పించింది. ఈ భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ద్వారాలు తెరిచింది. ఈ భారత రాజ్యాంగం చివరికి ఆ ఆర్టికల్ ప్రకారం ఏర్పడి ఈ తెలంగాణ రాష్ట్రానికి నిన్ను ముఖ్యమంత్రిని చేసింది.? ఆ ముఖ్యమంత్రి పదవి స్వీకరించేటప్పుడు రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఆ రాజ్యాంగం విలువలను కాపాడుతానని ప్రజలకు చెప్పి నేడు రాజ్యాంగాన్ని మార్చు మార్చులనడం నీ నీతి మాలిన తనానికి నిదర్శనం. నీలాంటి చేత నాయకులు ఉంటారనే ఏ నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఊహించి అతను రాజ్యాంగం గురించి ఏమన్నారంటే. రాజ్యాంగం ఎంత మంచిదైన దీనిని అములు చేసేవారు చేత్తాగాళ్లు ఉ ంటే ఫలితాలు కూడా చేత్తగానే ఉంటాయి అని. అందుచేత ఇప్పుడు ప్రజలు మార్చాల్సింది. రాజ్యాంగాన్ని కాదు నీలాంటి చేత్త నాయకుల్ని ఈ కార్యక్రమంలో రమాబాయి మహిళ సంఘం అధ్యక్షురాలు కాంబ్లీ మహానంద బాయి. దవనే కేవల్లబాయి. వింకరే లక్ష్మిబాయి. వాగ్మరే సవిత. మానే మిలింద్. వికరే భగవాన్. దవనే సంజీవ్. వింకరే ప్రకాష్. దవనే పల్వంత్. పాల్గొన్నారు.

## నీటిట్యాంకును ఏర్పాటుచేసిన సర్పంచ్ భూక్యా శివ..



ఏన్కూరు, ఫిబ్రవరి 2 (ప్రజా పాలన న్యూస్): ఏన్కూరు మండలంలోని హిమామ్ నగర్ గ్రామ పంచాయతీలో నూతనంగా నర్సరీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ నర్సరీలో మొక్కలకు నీటి సదుపాయం కోసం గ్రామ సర్పంచ్ భూక్య శివ ప్రత్యేక వాటర్ ట్యాంకును ఏర్పాటుచేశారు. ఈ మేరకు ట్యాంక్ ను తన సిబ్బందితో మొక్కలు ఉ న్న పైభాగంలో అమర్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివ మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కలకు నీటి సౌకర్యం అధికంగా ఉన్నందునా ఈ ట్యాంక్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి విజయ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 03, ఫిబ్రవరి 2022


## రాష్ట్రాలకు పన్ను స్వేచ్ఛ ఉండాలి

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2022–23 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్‌లో దేశీయంగా ఉత్పత్తి కార్యకలాపాల పెరుగుదలకు ఇతోధిక ప్రాధాన్యమిచ్చారు. దేశీయ పరిశ్రమల నుంచి రక్షణరంగ పరికరాల కొనుగోళ్లకు కేటా యింపులను 58 శాతం నుంచి 68 శాతానికి పెంచారు. దేశంలో ఉత్పత్తి కార్యకలాపాలు ఇతోధిక పెరుగుదలకు దోహదం చేసే ఇతర వస్తువులకు సైతం మంచి రాయితీలు కల్పించారు. మొబైల్ ఫోన్లకు అవసరమైన అద్దాల దిగుమతిని మరింత సులభతరం చేయడం ఇందుకొక ఉదాహరణ. దేశంలోనే ఉత్పత్తి చేసేందుకు అన్ని సదుపాయాలు ఉన్న యంత్రసామగ్రి మొదలైన ఉత్పాదక వస్తువులపై దిగుమతి సుంకాన్ని బాగా పెంచారు. అలాగే మనం ఉత్పత్తి చేసుకోగల నిర్దిష్ట రసాయనాలపై కూడా దిగుమతి సుంకాలను పెంచారు. సౌరఫలకాల తయారీకి గణనీయమైన ప్రోత్సాహకాలు ఇచ్చారు. ఈ విధానాలన్నీ సహేతుకంగా ఉన్నాయి. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని సంపూర్ణంగా విజయవంతం చేసేందుకు సరైన దిశలో పలు నిర్ణయాలు తీసుకున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను అభినందించి తీరాలి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారానికి వచ్చిన నాటి నుంచీ సప్లయ్ సైడ్ ఆర్థిక విధానాల (ఆర్థికాభివృద్ధి సాధనకు సమష్టి డిమాండ్ కంటే సమష్టి సప్లయ్‌కు అధిక ప్రాధాన్యమిచ్చే విధానాలు)కే ప్రాధాన్యమిస్తూ వస్తోంది. ఈ విధానాల ఫలితంగా మన ఆర్థికవ్యవస్థ పురోగతి మందగించిందనేది ఒక వాస్తవం. మరి ఆ విధానాలను ఇంకా కొనసాగించడమే కొత్త బడ్జెట్‌తో ఎదురవుతున్న ఒక మౌలిక సమస్య. ఆత్మనిర్భర్ భారత్ సాధించడానికి చేపట్టిన 'ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకం' (పిఎల్ఐఎస్)పై వ్యయాలను ఆర్థికమంత్రి భారీగా పెంచారు. ప్రైవేట్ పెట్టుబడులను పెంపొందించేందుకు పలు ప్రోత్సాహకాలను సమకూర్చారు. అయితే దీనివల్ల ఎటువంటి ప్రయోజనముండబోదు. ఎందుకని? వ్యాపారవేత్తలు ఎప్పుడైనా సరే తమ ఉత్పత్తులను మార్కెట్‌లో విక్రయించగలమా లేదా అనే విషయంపైనే తమ దృష్టిపెడతారు. మార్కెట్‌లో డిమాండ్ కొరవడిన పక్షంలో ఆదాయపు పన్ను మినహాయింపులు లేదా 'ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాలు' గణనీయంగా ఉన్నప్పటికీ పెట్టుబడి పెట్టడానికి సుముఖంగా ఉండడు. మరి వ్యాపారవేత్తలకు ఆదాయం లేనప్పుడు వారికి ఆదాయపు పన్ను రూపేణా ఎన్ని ప్రోత్సాహకాలు ఇచ్చినా ప్రయోజనమేముంది? మార్కెట్‌లో బంగాళదుంపలను కొనుగోలు చేసేవారు లేనప్పుడు ఆ పంటను సాగుచేసిన రైతులకు, తమ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో మార్కెట్‌కు చేర్చేందుకు ప్రోత్సాహకాలు సమకూర్చిన వైనంగా ఉంది నిర్మలా సీతారామన్ కొత్త బడ్జెట్. కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్న లక్షలాది యువజనులకు ఉద్యోగావకాశాలు ఎలా కల్పించనున్నదీ ఆర్థిక మంత్రి ప్రస్తావించనేలేదు. ఉద్యోగాలు లేనప్పుడు ఆదాయాలు ఉండవు. ఆదాయాలు లేనప్పుడు ఎవరు మాత్రం ఏం కొనుగోలు చేస్తారు? కొనుగోళ్లు కొరవడినప్పుడు మార్కెట్‌లో డిమాండ్ ఉండదు. డిమాండ్ లేనప్పుడు ఆర్థికాభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? సప్లయ్ సైడ్ ఆర్థిక విధానాలతో ఇదే అసలు సమస్య.

నెలవారీ 'వస్తుసేవల పన్ను' (జీఎస్టీ) వసూళ్లు రూ. 1.4 లక్షల కోట్లకు పెరగడం పట్ల ఆర్థిక మంత్రి తనను తాను అభినందించుకున్నారు. మంచిదే. అయితే ఒక ఏడాది వ్యవధిలో జీఎస్టీ నెలవారీ వసూళ్లు రూ. 1.0 లక్షల కోట్ల నుంచి రూ. 1.4 లక్షల కోట్లకు అంటే 40శాతం పెరిగినప్పుడు స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) కేవలం 9శాతం మాత్రమే ఎందుకు పెరిగింది? తయారీ కార్యకలాపాలు అనియత రంగం నుంచి నియత రంగానికి బదిలీ అయిన తయారీ కార్యకలాపాల మూలంగానే జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. పల్లీలను అందమైన ప్యాక్‌లలో విక్రయిస్తున్న పెద్ద వ్యాపారవేత్తల కారణంగా వీధి చివర పల్లీలు అమ్ముకునే వారు తమ జీవనాధారాలను కోల్పోతున్నారు. వీధుల్లో పల్లీలు అమ్ముకునేవారు జీఎస్టీ చెల్లించరు. వాటిని అందమైన ప్యాక్‌లలో అమ్ముకునే పెద్ద తయారీదారులు మాత్రమే జీఎస్టీ చెల్లిస్తారు. వ్యక్తులు లేదా చిన్న సంస్థల నుంచి పెద్ద వ్యాపారసంస్థలకు తయారీ కార్యకలాపాలు బదిలీ కావడం వల్ల జీఎస్టీ వసూళ్లలో పెరుగుదల సంభవించినా ఉత్పత్తి కార్యకలాపాల్లో పెరుగుదల చోటుచేసుకోలేదు. ఇదే జీఎస్టీ వసూళ్ల ప్రోత్సాహకరంగా ఉండడానికి ప్రధాన కారణం. అయితే పేదల జీవనోపాధులను, మధ్యతరగతి ప్రజల ఉద్యోగాలను రక్షించేందుకు ఆర్థికమంత్రి ఎలాంటి చర్యలు చేపట్టలేదు! జీఎస్టీ వసూళ్ల తగ్గుదల కారణంగా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించడమనేది 2022 జూలై నుంచి నిలిచిపోతుంది. జీఎస్టీ అమలులోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రాలలో వసూళ్ల లోటును కేంద్రమే భర్తీ చేస్తుంది. అలా రాష్ట్రాలలో జీఎస్టీ వసూళ్లలో 20 నుంచి 40 శాతం మేరకు తగ్గుదల కనిపిస్తుంది. వచ్చే జూలై అనంతరం కేంద్రం నుంచి ఎటువంటి నష్టపరిహారం చెల్లించదు. మరి ఆదాయం గణనీయంగా కోల్పోతున్న రాష్ట్రాలు ఏం చెయ్యాలి? అటువంటి రాష్ట్రాలు భారీ రుణాలు తీసుకునే సదుపాయాన్ని నిర్మలా సీతారామన్ కల్పించారు. రుణాలతో ఆర్థిక సమస్యలు పరిష్కారం కావు. రాష్ట్రాలు తమ ఆదాయాలను తాము సమకూర్చుకోవల్సిన అవసరం ఉంది. జీఎస్టీ అమలులోకి వచ్చిన 2017 నుంచి 2022 జూలై వరకు సంబంధిత ఆదాయ నష్టాన్ని కేంద్రం చెల్లించే నష్టపరిహారంతో రాష్ట్రాలు భర్తీ చేసుకుంటున్నాయి. వచ్చే జూలై తరువాత, కేంద్రం కల్పించనున్న భారీ రుణ సదుపాయాన్ని ఉపయోగించుకుని మరికొన్ని సంవత్సరాలు తమ ఆదాయ సమస్యలను అధిగమించగలుగుతాయి. ఆ పిదప వాటి పరిస్థితి ఏమిటి? జీఎస్టీ విషయంలో రాష్ట్రాలకు ఆర్థికమంత్రి సమకూర్చిన భారీ రుణసదుపాయం ఉద్యోగం కోల్పోయిన వ్యక్తికి రుణసదుపాయం సమకూర్చే చందమేనని చెప్పక తప్పదు. ఉద్యోగం లేని వ్యక్తి అప్పుల ఆధారంగా ఎంతకాలం మనుగడ సాగించగలడు? ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ అధికార పరిధిలో జీఎస్టీ రేట్లను సొంతంగా నిర్ణయించుకునేందుకు కేంద్రం అనుమతించి తీరాలి. ఇటువంటి అనుమతి ఇవ్వని పక్షంలో రాష్ట్రాలు ఇప్పుడు గానీ, ఐదు సంవత్సరాల అనంతరం గానీ తమకు అవసరమైన ఆదాయాన్ని సమృద్ధంగా సమకూర్చుకోలేవు. పరిస్థితులు మరింత ఘోరంగా దిగజారుతాయి.

# స్వప్నంగా మిగిలిన సంక్షేమం!




గతంలో బడ్జెట్ సమావేశాలంటే ఎంతో ఉత్కంఠ కలిగేది. ఆర్థిక మంత్రి ఒక్కో ప్రతిపాదనను ప్రకటిస్తుంటే ఆశ్చర్యం కలిగేది. దేశంలో అన్ని వర్గాలూ బడ్జెట్ కోసం ఎదురుచూసేవి. అయితే ఇప్పుడు ఆ ఉత్కంఠ ఏమీ లేకుండా పోయింది. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో బృహత్తర నిర్ణయాలుంటాయని, తన వైఖరికి భిన్నంగా సాగు చట్టాలను వెనక్కు తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ జనరంజక ప్రతిపాదనలతో ముందుకు వస్తారని ఊహించిన వారికి ఆశాభంగం ఎదురైంది. ముఖ్యంగా బిజెపి నేతలే ఖిన్నులైనట్లు కనిపిస్తోంది. చూస్తూ ఉండండి.. 'ఈ బడ్జెట్‌లో కీలక మార్పులుంటాయి. మమ్మల్నందర్నీ జనంలోకి వెళ్లి బడ్జెట్ గురించి చెప్పేందుకు సిద్ధంగా ఉండమని మోదీ గారు చెప్పారు' అని సీనియర్ బిజెపి నాయకుడొకరు బడ్జెట్ ముందు రోజు అన్నారు. మరి ఇప్పుడు ఏ అంశాల గురించి జనంలోకి వెళ్లాలో వాళ్లే తేల్చుకోవాలి. గత రెండేళ్లుగా పార్లమెంట్ సమావేశాలు సరిగా సాగడం లేదు. కరోనా దెబ్బకు సమావేశాలు కుంచించుకుపోగా, దాదాపు ప్రతి సమావేశంలో ప్రతిపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చూస్తుంటే పార్లమెంట్ సాగకపోవడం తమకే లాభమని ప్రభుత్వం భావిస్తున్నట్లు అర్థమవుతోంది. 2020 శీతాకాల సమావేశాలు కూడా సాగు చట్టాలపై రైతుల నిరసన ప్రదర్శనల మధ్య స్తంభించిపోయాయి. సాగు చట్టాలపై రాజ్యసభలో ఓటింగ్ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తే బలవంతంగా ఆ బిల్లులను ఆమోదించారు. ప్రతిపక్ష సభ్యులను సభనుంచి సస్పెండ్ చేశారు. దీనితో ప్రతిపక్షాలే ఉభయ సభలను స్తంభింపచేశాయి. మొత్తం రాత్రంతా మహాత్మాగాంధీ విగ్రహం ముందు ధర్నా చేశాయి. గత సమావేశాల్లో దాదాపు 12 మంది ప్రతిపక్ష సభ్యులను సభనుంచి సస్పెండ్ చేయడంతో మొత్తం రాజ్యసభ సమావేశాలు స్తంభించిపోయాయి. నిజానికి వర్షాకాల సమావేశాల్లో జరిగిన కల్లోలానికి శీతాకాల సమావేశాలను బలి చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుంది. అంతకు ముందు వర్షాకాల సమావేశాలపై పెగాసస్ నిఘా ఆవరించింది. ఇప్పుడు కూడా న్యూయార్క్ టైమ్స్ కథనం పుణ్యమా అని పెగాసస్ మళ్లీ తెరమీదకు వచ్చింది. పెగాసస్ నిఘా తమ ప్రత్యర్థులపై ప్రయోగించారన్న విషయం అందరికీ తేటతెల్లమైనా ప్రభుత్వం మాత్రం బుకాయిస్తూనే ఉంది. నిజానికి ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు ప్రభుత్వం జవాబు చెబుతూనే పార్లమెంట్‌ను సజావుగా నడిపించే అవకాశాలున్నాయి. ధరల పెరుగుదల, నిరుద్యోగం గురించి బయట ప్రతిపక్షాలు ఎంత నిరసన వ్యక్తం చేసినా పార్లమెంట్‌లో గట్టి సమాధానం చెప్పి ప్రభుత్వం వారిని తిప్పిగొట్టే అవకాశాలున్నాయి. దీనివల్ల ఆసక్తికరమైన చర్చకు అవకాశం ఉన్నది. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే అటు ప్రభుత్వ పక్షాన, ఇటు ప్రతిపక్షాల తరఫున సమర్థంగా మాట్లాడే నేతలు తగ్గిపోతున్నారు. గతంలో సుష్మాస్వరాజ్, వెంకయ్యనాయుడు, అరుణ్ జైట్లీ రంగంలోకి దిగితే గ్యాలరీలు కిటకిటలాడిపోయేవి. ఇప్పుడు ఒక్కరు కూడా ఉండడం లేదు. ఆర్థిక సర్వేలోనే ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరిగిపోతున్న విషయాన్ని ప్రస్తావించారు. గత డిసెంబర్‌లో రిటైల్ రంగంలో ద్రవ్యోల్బణం 5.6 శాతం పెరిగితే, టోకు ధరల ద్రవ్యోల్బణం అత్యధిక స్థాయిలో 14.2 శాతం పెరిగిందని ఆర్థిక సర్వే ప్రస్తావించింది. అదే అంశాన్ని ప్రభుత్వం వివరిస్తే అందులో తప్పేముంటుంది? కానీ పార్లమెంట్ సమావేశమయిన ప్రతిసారీ ప్రభుత్వం ఆత్మరక్షణలో పడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రతిపక్షాలను రెచ్చగొట్టడం, వారు గందరగోళం సృష్టిస్తే నెపం వారిమీదకు నెట్టివేసి తమ ఇష్టారాజ్యంగా బిల్లులను ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది. ముఖ్యంగా రాజ్యసభలో మైనారిటీలో ఉన్న ప్రభుత్వానికి సభ గందరగోళంలో పడితే బిల్లులను ఆమోదింపచేసుకోవడం సులభంగా మారింది. పార్లమెంటరీ ప్రమాణాల గురించి తరుచూ మాట్లాడే రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు, ఎంపి కాకముందు మంచి జర్నలిస్టుగా పేరు పొందిన డిప్యూటీ చైర్మన్ హరివంశ్ తమ కళ్లముందే సభా కార్యక్రమాలు కొట్టుకుపోతుంటే నిస్సహాయంగా చూస్తూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. 'అసలు పార్లమెంట్ సమావేశాల కోసం ఢిల్లీ రావాలంటేనే మనసు సహకరించడం లేదు. ఒకవైపు శీతాకాలం, వాతావరణ కాలుష్యంబీ మరోవైపు రాజకీయ కాలుష్యం, గడ్డకట్టినట్లున్న ప్రభుత్వాధి నేతల వైఖరి' అని ఒక సీనియర్ రాజకీయ నాయకుడు వ్యాఖ్యానించాడు. 'అయినా తప్పనిసరై పార్టీ రాజకీయ అవసరాలు, తన రాజకీయ భవిష్యత్ రీత్యా ఢిల్లీ రావల్సి వస్తుందని' ఆయన అన్నారు. వారికే ఇలా ఉంటే పార్లమెంట్ కార్యకలాపాలను రిపోర్టు చేసే విలేఖరులకు, పార్లమెంట్‌కు తప్పనిసరిగా వెళ్లే అధికారులకు ఎలా ఉంటుందో ఊహించవచ్చు.

ప్రతిసారి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజు రాష్ట్రపతి చేసే ప్రసంగం ఒక లాంఛనప్రాయమే అయినా రాష్ట్రపతి ప్రసంగాలకు ఎంతో ప్రామాణికత ఉండేది. మరో నాలుగు నెలల్లో తన పదవీకాలాన్ని పూర్తి చేసుకోబోతున్న రాంనాథ్ కోవింద్ 14వ రాష్ట్రపతిగా వెలువరించిన చివరి ప్రసంగం మొక్కుబడిగా ముగిసింది. ప్రతి రాష్ట్రపతి, తన ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించడం మామూలే కాని, ఇతర రాజకీయ నాయకులు సభలో చేసే ప్రసంగాలు, ఎన్నికల సభల్లో చేసే ప్రసంగాలకు అది భిన్నంగా ఉంటుంది. ప్రభుత్వ గణాంక వివరాలను ప్రస్తావించడం మాత్రమే కాక, దేశ ప్రజలను చైతన్యపరిచే, వారికి ఆత్మస్థైర్యం కలిగించే, భవిష్యత్ పట్ల ప్రేరణ కలిగించే అనేక అంశాలు ఉంటాయి. కాని రాంనాథ్ కోవింద్ తన చివరి ప్రసంగంలో కేవలం గణాంక వివరాలను మాత్రవే చెప్పి మోదీ సర్కార్‌ను ఆకాశానికెత్తడానికే పరిమితమయ్యారు. బహుశా 15వ రాష్ట్రపతిగా తనను మోదీ కొనసాగించవచ్చునని ఆయన భావిస్తున్నారా? మోదీ మనసులో ఉన్నది ఆయన కేమి ఎరుక? నిజానికి రాష్ట్రపతి ప్రసంగంలో అరకొర లెక్కలే ఉన్నాయి. ఆయన చెప్పిన విషయాలకూ ఎన్నికల సభల్లో నేతలు చెప్పుకునే అర్ధసత్యాలకూ పెద్ద తేడా లేదు. ప్రభుత్వం ఇచ్చిన గణాంక వివరాలే ఆయన చదివారంటే గణాంక వివరాలు తప్ప చెప్పేందుకు ఆయన వద్ద ఏమీ లేదనట్లు కనిపిస్తోంది. నిజానికి ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ప్రతి సందర్భంలోనూ ఈ గణాంక వివరాలు ఉల్లేఖిస్తూనే ఉంటారు. సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారులు కూడా ఈ గణాంక వివరాలను పదే పదే వెల్లడిస్తూనే ఉంటారు. రాష్ట్రపతి ప్రసంగం అంతకంటే భిన్నంగా ఏమీ లేదు. కరోనాకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేస్తున్న పోరాటం, వాక్సిన్, ఆరోగ్య వ్యవస్థ గురించి, ఆయుష్మాన్ భారత యోజన, జన ఔషధి కేంద్రాల గురించి చెప్పుకున్నారు. కరోనా పట్టిపీడించిన 2021%--%22లోనే బడ్జెట్‌ను 35 శాతం తగ్గించారు. ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలు ఆరోగ్యరంగానికి బడ్జెట్ పెంచితే గత ఏడాది మన ప్రభుత్వం అందులో 1400 కోట్లు తగ్గించింది. జీడీపీలో 3 శాతం ఆరోగ్య రంగానికి కేటాయించాలని ఆర్థిక సర్వే ప్రతిపాదిస్తే ఆరోగ్య బడ్జెట్ మొత్తం జీడీపీలో 1.5 శాతానికే స్తంభించిపోయింది. అంతే కాదు, అనేక ప్రజా సంక్షేమ పథకాలకు, గ్రామీణ రంగాలకు పెట్టుబడులు తగ్గిపోయాయి.

కొత్త విద్యావిధానం వల్ల ఆత్మనిర్భరత పెరిగిందని రాష్ట్రపతి చెప్పుకోవడం హాస్యాస్పదం. విద్యారంగంలో ఆత్మనిర్భరత పెరగాలంటే మంచి అధ్యాపకులను నియమించాలి, మంచి ప్రయోగశాలలను, గ్రంథాలయాలను ఏర్పర్చాలి, మంచి విశ్వవిద్యాలయాలను, కళాశాలలను ప్రారంభించాలి. అయితే మన దేశంలో కేవలం కోట్లాది రూపాయల ఫీజులు వసూలు చేసి కేవలం ఉన్నత వర్గాలకు చెందిన విద్యార్థులకు చదువు చెప్పే విశ్వవిద్యాలయాలు పెరిగాయి కానీ విద్యాప్రమాణాలు మాత్రం పెరగలేదు. కరోనా మూలంగా వేల సంఖ్యలో పాఠశాలలను మూసేశారు. ఆన్‌లైన్ కోర్సులు పూర్తిగా యాంత్రికంగా మారాయి, ఆరోగ్యరంగం మాదిరే విద్యారంగంలో ఆత్మనిర్భరత కూడా ఒక తమాషాగా మారింది. వర్తకరంగంలో ఆత్మనిర్భరత కూడా సమీప భవిష్యత్‌లో ఏర్పడే అవకాశాలు లేవు. ఎగుమతులు పెరుగుతున్నప్పటికీ అంతకంటే ఎక్కువగా దిగుమతులు కూడా పెరగడంతో వర్తకపు లోటు 17.94 బిలియన్ డాలర్లకు చేరుకోవడం గమనార్హం. నిజానికి 2022 సంవత్సరాంతంలోగా రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రధానమంత్రి ప్రకటించారు. ఈ విషయం రాష్ట్రపతి ప్రసంగంలో ఏ మాత్రం ప్రస్తావనకు రాకపోగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి బృహత్తర ప్రకటనలు ఏమీ లేవు. ఎరువుల ధరలు పెరిగినప్పటికీ సబ్సిడీకి గతంలో ఖర్చు పెట్టిన మొత్తంలో కోత పెట్టారు. దేశంలో రైతులు ఏడాదికి పైగా రోడ్డుపై కూర్చుని ఆందోళన చేసిన తర్వాత ప్రభుత్వం చట్టాలు వాపసు తీసుకుంది, రికార్డు స్థాయిలో కొన్నామని చెబుతుంది కాని ప్రతిసారీ అలా జరగదు, కరోనా సమయంలో అయిదుకిలోల ఆహార ధాన్యాలు ఉచితంగా పంచుతున్నారు కనుక రైతుల నుంచి అధిక స్థాయిలో ఆహార ధాన్యాలు కొనుగోలు చేస్తున్నారు. కాని అదే సమయంలో రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించే విషయంలో చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ప్రభుత్వం ఉచితంగా ఆహారధాన్యాలను పంచుతున్నారని చెప్పుకున్నారు. అయితే గత ఏడాది పోషకాహారానికి బడ్జెట్‌ను 27శాతం– రూ. 37వేల కోట్లనుంచి రూ. 27వేల కోట్లకు తగ్గించారు. అంతర్జాతీయ ఆకలి సూచికలో 116 దేశాల్లో భారత్ 101వ స్థానంలో ఉన్నది. ఈ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌లో చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

కేంద్ర బడ్జెట్ ప్రగతిశీలకమని, ప్రజలకు సన్నిహితంగా ఉన్నదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పుకున్నారు, కాని ఏ వర్గం ప్రజలకు సన్నిహితంగా ఉన్నదో, ఎవరికి ప్రగతిశీలకమో బడ్జెట్ ప్రతిపాదనలే స్పష్టం చేస్తున్నాయి. సామాన్యులు, రైతులు, మధ్యతరగతి, నిరుద్యోగుల వరకు ఇది యథాతథ బడ్జెట్. అంటే వారి జీవితాల్లో పెద్దగా మార్పులు ఉదయించే అవకాశాలు లేవు. ప్రభుత్వ పెట్టుబడి వ్యయం పెరగడం మూలంగా అభివృద్ధి రేటు పెరుగుతుందని, నిరుద్యోగం తగ్గిపోతుందని గత కొద్ది సంవత్సరాలుగా చెబుతూనే ఉన్నారు. సెంట్రల్ విస్టాలు, కారిడార్లతో అభివృద్ధి రేటు పెరిగి, నిరుద్యోగం తగ్గిపోతే ఈ పాటికి దేశంలో నిరుద్యోగం మాయమై ఉండాలి కదా!

## చిన్నారి పాపలం

చిన్నారి పాపలం
చిరునవ్వు జల్లులం
పెద్దలను ఎంతో గౌరవిస్తాం
పేదలను ప్రేమగా ఆదరిస్తాం

గిజిగాడి అల్లికలం
గునుగుపూల రంగులం
గురువులను పూజిస్తాము
చదువుల బాటన పయనిస్తాం

చిటపట చినుకులం
సీతాకోక చిలకలం
చెలిమికి చేయూతలవుతాం
చెడుమార్గాన్ని విస్మరిస్తాం



అల్లరి పిల్లలం... అయినా
అణుకువగా మేముంటాం
అవినీతిని ఎదిరిస్తాం
నిజాయితీగా జీవిస్తాం

చినుకుపూల రెక్కలం
చదువులమ్మను మొక్కుతాం,
ఓర్పుగా నేర్పుగా వ్యవహరిస్తాం
పట్టుదలతో శ్రమిస్తాం
విజయాన్ని సాధిస్తాం....!!

## నాలో మరో లోకం

కాలాలు
ఊహా ప్రవాహాలు
జీవన గమనాలు
ఋతువుల ఆకృతులు
చూపులుజి
చెట్ల కొమ్మల వెంట
మురిసి పోతుంటాయి
పువ్వుల వెంట పూస్తుంటాయి

నేనలా కాసేపు ఉండిపోతాను
పొద్దువెంట చూపు ఆరేస్తూ
సంధ్య వెంట అలా నిద్రపోతాను

ఎగిరే పక్షుల గుంపులో
కదిలే మబ్బుల కురులలో



చినుకు చినుకుగా రాలి
తడిసి తన్మయంగా మిగిలిపోతాను

అప్పుడే
నాలో మరో లోకం చిగురిస్తుంది

## భారత రాజ్యాంగాన్ని మార్చాలి అని వాఖ్యానించిన కేసీఆర్ నిర్ణయాన్ని ఖండిస్తున్నాం

### డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్



ఇబ్రహీంపట్నం పిబ్రవరీ 2 ప్రజాపాలన ప్రతినిధి :భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది అనే కనీస అవగాహన లేకుండా మాట్లాడటం కేసీఆర్ అనైతికతకు నిదర్శనం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం రోజున కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విధేయత చూపుతానని,రాజ్యాంగాన్ని శాసనాలను అనుసరించి ప్రజలందరికీ న్యాయం చేకూర్చుతానని ప్రమాణం చేశారు.భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం,విధేయత చూపకుండా.రాజ్యాంగాన్నే మార్చాలి అని ప్రకటన చేసిన మీకు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదు.భారత రాజ్యాంగాన్ని అవమానించిన కేసీఆర్ బహుజన సమాజానికి క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేస్తున్నాం.భారత రాజ్యాంగం పట్ల తాను చేసిన వాఖ్యలను ఉపసంహరించుకోవాలి.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం బహుజనులు అంతా పోరాటానికి సిద్ధం కావాలని డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ ఓయూ విద్యార్థి నాయకుడు జంగిలి దర్శన్ ఇబ్రహీంపట్నం లోని విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు.

## మధిర మెయిన్ రోడ్ లో ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



మధిర ఫిబ్రవరి 2 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో మండల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో లో సభ్యత్వవ నమోదు ముమ్మరంగా కార్యక్రమం చేపదుతున్నట్టు జరుగుతోందని వారు తెలిపారుమండల పట్టణ కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకటరమణ గుప్తాలి మధిర మండల సభ్యత్వ ఇంచార్జ్ లిపెంద్ర అంజయ్యలి ఆధ్వర్యంలో ఈరోజు మధిర మెయిన్ రోడ్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారుఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్‌లి మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్‌లి ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు లిషేక్ మహమ్మద్ అలీలి డివిజన్ అధ్యక్షులు లిబిట్రా ఉద్దండయ్యా, షేక్ బాజీ, కోట నాగరాజు, మాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, రబ్బాని,జహంగీర్‌లి మొదలగు వారు పాల్గొన్నారు

## ఆర్య వైశ్యునిపై దాడిని ఖండిస్తూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పోలీసులకు, మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు



మధిర ఫిబ్రవరి 2: ప్రజా పాలన ప్రతినిధిమున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ డిపో పక్క రోడ్డులో కాంట్రాక్టర్ బావమరిది ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆర్యవైశ్య దు పల్లపోతు ఉపేందర్ పై దాడి చేసి కులం పేరుతో దూషించటం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈరోజు టౌన్ పోలీస్ స్టేషన్ లో, మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆర్య వైశ్యులు మాట్లాడుతూ సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు వనమా కిరణ్, మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద్ స్విమ్మర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చల్లా సత్యనారాయణ, వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ ఇరుకుల్ల సురేష్, మిరియాల కాశీ విశ్వేశ్వర రావు వంగవీటి రాజశేఖర్ బాధితులు పల్లపోతు ఉపేంద్ర. రామకృష్ణ, నందిగామ పురుషోత్తం, ప్రసాద్, వెచ్చ రామకృష్ణ, శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ కార్యవర్గం ఎన్నిక



కొడిమ్యాల,ఫిబ్రవరి 02 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కొడిమ్యాల పట్టణ కార్యవర్గ ని మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడిగా అంకం మహేందర్ ,ప్రధాన కార్యదర్శిగా మంచాల భూమేష్, కోశాధికారిగా . ఎర్రోజు శ్రీధర్ లను బిజెపి మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం లు అందజేశారు అని పట్టణ అధ్యక్షులు శ్రీనివాస చారి తెలిపారు ఈ కార్యక్రమంలో జనార్ధన్ ,నాగరాజు, నరేష్, మనోజ్ ,రాజు, నరేష్,. మున్నా పాల్గొన్నారు.

## పురపాలక పన్నులు నకాలంలో చెల్లించాలి



మంచిర్యాలబ్యూరో, ఫిబ్రవరి 2, ప్రజాపాలన :జిల్లాలోని 7 మున్సిపాలిటీలు మంచిర్యాల, నస్పూర్, క్యాతన్ పల్లి, మందమర్రి, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూర్ల పరిధిలో 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులను ప్రజలకు నకాలంలో చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపాలిటీల పరిధిలో ఇంటి పన్ను, నీటి కుళాయి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుములు, ఎంక్రోచ్మెంట్ రుసుములు, ప్రకటనల రుసుములు, మున్సిపల్ షాపు కిరాయి బకాయిలు ఉన్న వారు మార్చి 31వ తేదీలోగా చెల్లించాలని, నకాలంలో చెల్లించని యెడల ప్రతి నెల 2% వడ్డీ పై వడ్డీ, ఇతర పన్నులపై అపరాధ రుసుము చెల్లించవలసి ఉ ంటుందని తెలిపారు.

# విద్యారంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పేందుకే బడ్జెట్లో నిధులు తగ్గింపు

- నూతన విద్యావిధానం లక్ష్యాలు నేరవేరవు
- డిజిటల్ యూనివర్శిటీ ప్రతిపాదన
- విద్యారంగానికే పెనుప్రమాదం
- విద్యరంగానికి 10% నిధులు పెంచి ఇవ్వాలి
- ఎస్ఎఫ్ఐ యాచారం మండల అధ్యక్షులు

### విప్లవ్ కుమార్



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 2 ప్రజాపాలన ప్రతినిధి : కేంద్రంఏయేటి కయేడు విద్యారంగాన్ని విస్మరిస్తూనే ఉ ంది.ప్రతి బడ్జెట్ లో లాగానే ఈ సారికూడా అది నిరూపితమైంది. 2022 - 23 ఆర్థిక సంవత్సరానికి ఈ రోజు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వం విద్యారంగానికి అరకొర కేటాయింపులు జరిపింది.ఈ కేటాయింపులు విద్యారంగం అభివృద్ధి ఏమాత్రం సరిపోవు.నూతన విద్యావిధానంతో దేశంలో నూతన ఒరవడిని సృష్టిస్తామని చెప్పిన నరేంద్ర మోదీ ఈ కేటాయింపులు ఏ మాత్రం నూతన విద్యావిధానం లక్ష్యాలను సాధించలేదు. ఈ బడ్జెట్ నిధులు కేటాయింపు భవిష్యత్ విద్యారంగాని ప్రైవేట్, కార్పోరేట్ శక్తులు చేతిలో విద్యారంగాని పెట్టె కుట్రలో భాగంగా ఉంది. ఇది పూర్తిగా విద్యరంగాని విస్మరించే బడ్జెట్ అని అన్నారు.-దేశంలో ప్రత్యక్ష తరగతికి భిన్నంగా డిజిటల్ విద్యను ప్రోత్సాహం కల్పిస్తున్నారు. దీనికోసం డిజిటల్ యూనివర్శిటీ స్థాపనకు కేంద్రం కుట్రలు చేస్తుంది. దీని ద్వారా విద్య కేంద్రీకరణ పెరగటం తోపాటు కొన్ని సెక్షన్ల విద్యార్థులకే చదువు అందుతుంది. ఇప్పటికే దేశంలో డిజిటల్ విద్య అసమానతలు వల్లన అనేక మంది విద్యకు దూరం అయ్యారు. డ్రాఫౌట్స్ పెరిగాయి.ఆదివాసీ ప్రాంతాల్లో విద్యార్థులకు ఇంటర్ నెట్ సౌకర్యం లేదు.డిజిటల్ యూనివర్శిటీ అంటే పూర్తి స్థాయిలో కార్పోరేట్ శక్తులే విద్యారంగంలో జోరబడే అవకాశం ఉంది. ఈ క్రమంలో దేశంలో నూతన విద్యాసంస్థల స్థాపన నూతన విద్య అవకాశలను బడ్జెట్లో ప్రస్తావించలేదు. ఉన్న యూనివర్శిటీలకు సౌకర్యాలు కల్పనలో నిధులు గురించి ప్రస్థావన లేదు. బడ్జెట్ పరిశీలిస్తే గతం కంటే పెరిగినట్లు ఉన్నా మొత్తం బడ్జెట్ పోల్చుకుంటే విద్యారంగానికి కేటాయింపులు తగ్గాయి.మొత్తం ? 39,44,909 కోట్ల బడ్జెట్ లో విద్యారంగానికి ? 1,01,800 కోట్లు మాత్రమే (2.58 %) కేటాయించింది. గత ఆర్థిక సంవత్సరం కేటాయింపులతో ( 2.25 %) పోలిస్తే పెరుగుదల నామమాత్రం.మొత్తం విద్యారంగ కేటాయింపుల్లో పాఠశాల విద్యకు ? 63449 కోట్లు, ఉన్నత విద్యకు ? 38351 కోట్లు కేటాయించింది.పాఠశాల విద్యలో ఉపాధ్యాయ శిక్షణ %ఢ% వయోజన విద్యకు గత సంవత్సరం ? 250 కోట్లు కేటాయించి వాటిని అత్యంత కనిష్టంగా ? 2.75 కోట్లకు నవరించింది. ఈ సంవత్సరం ? 127 కోట్లు మాత్రమే కేటాయింపులు జరిపింది. ఇతర అంశాల్లో %చీవీమీ% కు ? 350 కోట్లు, %ఖయీ% కు ? 7650 కోట్లు, %చీయీ% కు ? 4115 కోట్లు, %చీజజు=% కి ? 510 కోట్లు, సమగ్ర శిక్ష కు ? 37383 కోట్లు కేటాయించింది. మధ్యాహ్న భోజన పథకం పేరు ప్రధానమంత్రి పోషన్ శక్తి నిర్మాన్ గా మార్చినా కేటాయింపులు పెంచలేదు.గత సంవత్సరం లాగే ? 10234 కోట్లు కేటాయించింది. కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి 10 % కేటాయింపులు జరపాలన్న వివిధ కమీషన్ల సలహాల్ని విస్మరించి కేటాయింపులు 2.58 % కి మాత్రమే పరిమితం చేసింది. ప్రభుత్వాలు విద్యారంగాన్ని విస్మరిస్తున్నట్లు నిన్న విడుదల చేసిన ఆర్థిక సర్వే కూడా నిరూపించింది. ఈ బడ్జెట్ దేశ విద్యారంగాని మార్చేలా లేదు కదా కనీసం కరోనా లాంటి మహమ్మారి వస్తే కనీసం మౌళిక సదుపాయాలు కల్పించేలా కూడా లేదు.ఈ బడ్జెట్ నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు ఎస్.ఎఫ్.ఐ. పిలుపునిస్తుంది.. అని వారు అన్నారు.

## అయ్యా ముఖ్యమంత్రి మార్చాల్సింది భారత రాజ్యాంగాన్ని కాదూ నిన్ను నీ ప్రభుత్వాన్ని రవి కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి -ప్రజా పాలన : :గత కొన్ని రోజులుగా చేపట్టిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ డివిజన్ సిద్దిక్ నగర్ లో పలు సమస్యలపై రవి కుమార్ యాదవ్ స్థానిక నేతల తో కాలనీలలో పర్యటించడం జరిగింది . స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని నేనున్నానని వారికి భరోసా ఇవ్వడం జరిగింది .రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ. అయ్యా ముఖ్యమంత్రి మార్చాల్సింది మన భారత రాజ్యాంగాన్ని కాదు ముందుగా మిమ్మల్ని ముఖ్యమంత్రి పదవి నుంచి మార్చవలసిన అవసరం ఎంతైనా ఉంది మీ హయాంలో మీ టీఆర్ఎస్ నాయకులు ఎక్కడ దొరికితే అక్కడ భూములను కబ్జా చేస్తూ చిన్న పాటి వ్యాపారస్తులు కూడా వదలకుండా డబ్బులు వసూలు చేస్తూ విచ్చలవిడిగా బెల్ట్ బెల్టుషాపులను ఓపెన్ చేసి స్థానిక ప్రజలను తాగుబోతులుగా తయారు చేస్తున్నారు అని మీ ప్రభుత్వానికి సమస్యలపై చిత్తశుద్ధి లేదు లేదని డిమాండ్ చేశారు. సిద్దిక్ నగర్ కాలనీ లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అనే విధంగా సమస్యల వలయంలో చిక్కుకు పోయి కొట్టుమిట్టాడుతున్నారు ఇక్కడ ప్రజలు, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బస్తీ బాట నిర్వహించగా అనేక సమస్యలు యాత్రలో ఎదురవుతున్నాయి డ్రైనేజీ వ్యవస్థ లేక నడవడానికి రోడ్లు సరిగా లేక వర్షాకాలం వచ్చిందంటే సిద్ది నగర్ మొత్తం నదిని తలపించే విధంగా తయారయిందిలిఈ విధంగా ప్రజలు బాధపడుతూ ఉంటే ఇక్కడి అధికారులు ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం. మీకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇట్టి సమస్యలపై పరిష్కార మార్గాన్ని చూపుతారని లేనియెడల ప్రజలే మీకు బుద్ధి చెబుతారని హైదరాబాద్ హైటెక్ సిటీ అని గొప్పగా చెప్పుకునే మీరు చుట్టుపక్కల ప్రాంతాలను ఎందుకు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు .ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ఆంజనేయులు సాగర్ రాధా కృష్ణ యాదవ్, చంద్ర శేఖర్ యాదవ్, ఎల్లేష్, రేఖ, సంతోష్, సరోజ రెడ్డి, భరత్, రవి నాయక్ , గణేష్ ముదిరాజ్ ,శ్రీను, రాము సునీత, రజిత, మన్నెమ్మ ,ప్రభా, తదితరులు పాల్గొన్నారు.

## అంబెడ్కర్ సంఘ మండల అధ్యక్షులుగా తిరుపతి



కొడిమ్యాల, ఫిబ్రవరి 02 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తెలంగాణ అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షులుగా నల్లగొండ గ్రామానికి చెందిన కన్నం తిరుపతిని నియమిస్తూ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్నాథ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భముగా కన్నం తిరుపతి మాట్లాడుతూ నాపై ఉంచిన బాధ్యతాయుతమైన ఈ కార్యక్రమమును నేను నా స్వలాభం కోసం కాకుండా, మన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన డా.ఎం బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, వాళ్లను చైతన్య పరుస్తూ, రాష్ట్ర ఆదేశానుసారం మలుచుకుని, నా విధి నిర్వహణను సక్రమంగా నిర్వర్తిస్తానని మరొక్కసారి తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ఇరుగురాల ఆనందం మరియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్నాథ్ , జిల్లా అధ్యక్షులు లంక రవిందర్ , రామడుగు మండలం అధ్యక్షులు చంటి శ్రీనివాస్, లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దేశ ప్రజల ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాదు: సిపిఎం




ఇబ్రహీంపట్నం పిబ్రవరి తేది 2 ప్రజాపాలన ప్రతినిధి : సిపిఎం మండల కార్యదర్శి జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్ అన్నారు. కేంద్ర బడ్జెట్ పై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022-23 వార్షిక బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారు లోక్ సభలో 39లక్షల 44వేల 909 కోట్ల రూపాయల బడ్జెట్ అంచనాలతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అనేక సంక్షేమ పథకాలను విస్మరించి కార్పొరేట్లకు 12 శాతం పన్నుల్లో రాయితీ ఉంటే దానిని ఇప్పుడు 7 శాతానికి తగ్గించి ఆదాని, అంబానికి ఊడిగం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉంటుందని వారు విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు ఆపేందుకు ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం 73 వేల కోట్లు కేటాయిస్తే ఇప్పుడు 50వేల కోట్లు మాత్రమే కేటాయించడం ఉపాధి హామీ పథకంపై నేరపూరిత దాడి అని అన్నారు. కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తుంటే ప్రజా ఆరోగ్యం పట్టించుకోకుండా కనీస కరోనా అత్యవసర సేవలకు నిధులు కేటాయించకపోవడం కేంద్ర ప్రభుత్వానికి ప్రజలపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. విద్యారంగానికి గత కమీషన్లు బడ్జెట్ లో 10 శాతం నిధులు కేటాయించాలని చెబుతున్న కేవలం 3శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు మాటలు కోటలు దాటుతున్నవి తప్ప ఆచరణ మాత్రం గడప దాటడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బడ్జెట్లో సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉ ద్యమాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గరాములు, జగన్, లింగస్వామి, నాయకులు యాదగిరి, వీరేశం, రాఘవేందర్, శంకర్, స్వప్న, విజయమ్మ, సుమలత, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్, చరణ్, తరంగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తే సహించం

### కెసిఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి... వికారాబాద్ బిఎస్పి నాయకులు



వికారాబాద్ బ్యూరో 02 ఫిబ్రవరి ప్రజాపాలన : భారత రాజ్యాంగ బద్ధంగా ఎన్నికై ముఖ్యమంత్రిగా విధులు నిర్వహిస్తున్న కెసిఆర్ భారత రాజ్యాంగాన్ని మార్చాలనడం సిగ్గుచేటని వికారాబాద్ బిఎస్పి నాయకులు వికారాబాద్ ఇంచార్జ్ యాదయ్య, కోటపల్లి మండల ఇంచార్జ్ ఇంటెనుక అరుణ్, మర్పల్లి మండల ఇంచార్జ్ సన్నీ ఘాటుగా విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలో అసెంబ్లీ అధ్యక్షుడు క్రాంతికుమార్, అసెంబ్లీ ఇంచార్జ్ పెద్ది అంజయ్యల ఆదేశాల మేరకు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ సమక్షంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్టీఆర్ కూడలి వరకు నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ కూడలిలో సిఎం కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ ని నాదాల భేరీ మోగించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వారు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలనడం అమానుషమని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా భారత రాజ్యాంగం ఇప్పటికీ ముందస్తుగానే ఉందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్టికల్ 3 పొందుపర్చినందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనందుకే తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి వయ్యావని దెప్పి పొడిచారు. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ వలన ఈ రోజు మీరు ఈ విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో కష్టపడి ప్రపంచంలో ఎక్కడలేని విధంగా ప్రజాస్వామ్యం వర్ధిల్లే విధంగా ఈ దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికి దశ దిశ నిర్దేశించారని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన కొంతమంది స్వార్థపరులు రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడటం శోచనీయమన్నారు. ప్రపంచ దేశాలు మొత్తం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వైపు చూస్తుంటే అగ్రవర్ణ భావజాలంతో విషం కక్కుతున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా సిఎం కెసిఆర్ తప్పు తెలుసుకుని భారత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బిఎస్పి నాయకులు తదితరుల పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం



ఆత్కూరు ఫిబ్రవరి 2, ప్రజాపాలన: గ్రామపంచాయతీ నందు ఆత్కూరు గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పడి 3 సంవత్సరాలు పూర్తి అయ్యి 4 వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా సర్పంచ్ శ్రీమతి అబ్బూరి సంధ్యారాణి రామకృష్ణ చే పాలకమండలి చే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనైనది.ఇట్టి సమావేశానికి ముఖ్య అతిధిగా శ్రీ కుడుముల విజయభాస్కర్ రెడ్డి , ఎంపీడీఓ మధిర హాజరయ్యి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి కి గ్రామ సర్పంచి ఘనంగా సన్మానం చేశారు. ఇట్టి సమావేశంలో పంచాయతీ కార్యదర్శి కటికల శ్రీధర్ రెడ్డి మరియు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు..

## రమణరెడ్డికి మాజీ ఎంపీ పొంగులేటి నివాళులు..



తల్లాడ, ఫిబ్రవరి 2 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ సహకార సొసైటీ డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్ రెడ్డికి పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి దగ్గుల రమణారెడ్డి (60) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుమారుడు రాజశేఖర్ రెడ్డిని పరామర్శించి మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సంతాపం భూతిని వ్యక్తం చేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, మల్లవరం ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, తల్లాడ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, గోపాల్ రెడ్డి, అప్పిరెడ్డి, ఏమిశెట్టి నాగన్న, భద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడేమధిరలో పొంగులేటి పర్యటన



మధిర ఫిబ్రవరి 22 ప్రజా పాలన ప్రతినిధి మధుర మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రు పర్యటన వివరాల్లుు తెలిపిన టీఆర్ఎస్ నాయకులు తెలిపారు ఖమ్మం మాజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లిపొంగులేటి శ్రీనివా సరెడ్డి ఉ దయం 11గంటల హ నుంచిమధిర మండలంలోప ర్యటించనున్నారు. రెడ్డి గార్డెన్స్, మధిరలో జరగనున్న శీలం వీర వెంకటరెడ్డి– సంధ్య కుమారుని వివాహ వేడుకలో పాల్గొంటారు.మంకెన నాగేశ్వరరావురి తల్లి చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శిస్తారు. మధిరలో అడ్వకేట్ సుబ్రమణ్యంగా కుటుంబాన్ని పరామర్శిస్తారు. మధిరలో ఎల్ వీరెడ్డిగారి నాన్న చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శిస్తారు.వంగవీడు ఎంపీటీసీ జనార్దన్ రెడ్డిగారి పిన్ని అయిలూరి సీతమ్మ గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొంటారు.కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## జగిత్యాల జిల్లా కేంద్రంలో తెరాస భారీ ర్యాలీ ఊరేగింపు...

### ఎమ్మెల్సీ ఎల్.రమణ తెరాస జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు భారీ సన్మానం



జగిత్యాల, ఫిబ్రవరి 02 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇటీవల ఎన్నికైన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ జగిత్యాల తెరాస జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు జిల్లా నాయకులు జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ ఎమ్మెల్యేలు డా: సంజయ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కొండగట్టు వద్ద స్వాగతం పలికి జగిత్యాల కొత్త బస్టాండ్ నుండి టవర్ తహశీల్ చౌరస్తా వరకు ఊరేగింపుగా చేసి అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని ముగించారు. అనంతరం పద్మనాయక పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా తెరాస కార్యకర్తల సమావేశంలో సంక్షేమ మంత్రి ఈశ్వర్ జిల్లా అధ్యక్షుడైన కల్వకుంట్ల విద్యాసాగర్ రావుతో పార్టీ పటిష్టకు అంకిత భావంతో పని చేసి కార్యకర్తలకు అందుబాటులో ఉంటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ అందే విదంగా ఎల్లప్పుడు కృషి చేస్తూ అందుబాటులో ఉంటానని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చురుకైన కార్యకర్తగా పని చేయాలని విద్యాసాగర్ రావుతో మంత్రి కొప్పుల ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం వేద పండితులు మంత్రోచ్చనాలతో ఆశీర్వదించి ఘనంగా శాలువలతో సన్మానించారు. అనంతరం మంత్రి ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందరికి అందేవిదంగా మరియు ప్రతి కార్యకర్త పార్టీ పతిష్ఠకు ఒక సైనికునిగా పని చేయాలని కార్యకర్తల సమావేశంలో సూచించారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ చైర్మన్ గొడిసెల రాజేశం గౌడ్ గ్రంధాలయ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ ఎఎంసి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్లు మోర హన్మండ్లు బోగ శ్రావణి హరి చరణ్ రావు లోక బాపురెడ్డి సుధాకర్ రావు గట్టు సతీష్ ఎంపిపిలు జడ్పీటీసీలు వార్డు కౌన్సిలర్లు తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మభిక్షం శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

### గీత పని వారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దూసరి శ్రీరాములు గౌడ్



బోనకల్, ఫిబ్రవరి 2 ప్రజా పాలన ప్రతినిధి:ఈనెల 6 తేదీ న బోనకల్ మండలం, ముష్టికుంట్ల గ్రామంలో జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, పార్లమెంట్, శాసనసభ మాజీ సభ్యులు, సిపిఐ సీనియర్ నాయకులు ప్రజల మనిషి బొమ్మగాని ధర్మభిక్షం శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని తెలంగాణ గీత పనివాళ్ళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దూసారి శ్రీరాములు గౌడ్ పిలుపునిచ్చారు. బోనకల్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన అనంతరం బోనకల్ మండల కేంద్రంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొమ్మగాని ధర్మభిక్షం తన జీవితాంతం పేద ప్రజల కోసం పనిచేశారని నాలుగుసార్లు ఎమ్మెల్యేగా రెండు సార్లు ఎంపీగా గెలుపొందారని గుర్తుచేశారు. గౌడ వృత్తిదారుల కోసం గీత పనివారుల సంఘాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వంతో కొట్లాడి ఎన్నో చట్టాలను ఆయన తీసుకువచ్చారని కొనియాడారు. గీత పని వాళ్లకోసం ఆప్కారి వేలంపాట రద్దుచేసి సొసైటీల ఏర్పాటుకోసం అసెంబ్లీలో పోరాడి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘాలను సాధించారని కొనియాడారు. ఈనెల ఆరో తారీఖు నాడు ముష్టికుంట్ల లో జరిగే బొమ్మగాని ధర్మభిక్షం శత జయంతి ఉత్సవాలకు కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగమతి హేమంతరావు, బొమ్మగాని ప్రభాకర్, రాష్ట్ర నాయకులు బొమ్మగాని నాగభూషణం, రాష్ట్ర జిల్లా తదితరులు హాజరుకానున్నారని గౌడ సంఘ నాయకులు పాల్గొలని తెలియజేశారు .కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘాలకు 5 లక్షల రూపాయలు కేటాయించాలని ప్రతి సహకార సంఘానికి తాటి ఈత ఖర్జూర వలన పంపకాల కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు విడుదల చేసిన 565 జీవో ప్రకారం ప్రతి మండల కేంద్రాల్లో రెండు లేదా మూడు నీరా కేంద్రాలు ఏర్పాటు చేసి గౌడ వృత్తిదారులకు ఆదుకోవాలని ఆయన కోరారు. ధర్మభిక్షం జయంతి సందర్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు తోడేటి కొమురయ్య, వంగాల వెంకటేశ్వర్లు తోపాటు ప్రముఖ వైద్యులు బొల్లికొండ శ్రీనివాసరావు, కేశవగాని రాజశేఖర్ గౌడ్, సిహెచ్ రవి కుమార్ గౌడ్, కే మారుతి బాబు గౌడ్,శ్రీధర్ గౌడ్ ఆర్ రవి ప్రకాష్ గౌడ్ లను, ప్రముఖ వ్యాపారవేత్త వత్సవాయి రవి, మాజీ తాసిల్దార్ బొల్లి కొండ దుర్గయ్య, మండలంలో ఉన్న 11 మంది కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులను సన్మానించనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ధర్మభిక్షం అభిమానులు కమ్యూనిస్టు పార్టీ అభిమానులు గౌడ గుర్తి సోదరులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ,తెలంగాణ గీత పనివాళ్ళ సంఘం సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, జిల్లా నాయకులు ధారగాని నాగేశ్వరరావు, బంధం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సంస్థలకు అండగా కేంద్ర బడ్జెట్..

### కూచిపూడి వెంకటేశ్వరరావు విమర్శ..




తల్లాడ, ఫిబ్రవరి 2 (ప్రజాపాలన న్యూస్):కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం ఆశించిన నిధులు కేటాయించక చిన్న చూపు చూడటం భాధాకరమని తెలుగుదేశంపార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత బుధవారం ఆయన మాట్లాడుతూ మరోసారి వేతన జీవులను నిరుత్సాహ పరిచిందన్నారు. సామాన్యుడి స్థితిగతులను పరిగణలోకి తీసుకోకపోవడం నిరాశే మిగిల్చిందన్నారు. వ్యవసాయ రంగానికి పేలవంగా నిధులు కేటాయింపులు లేవన్నారు. నిత్యవసర వస్తువుల పై ఫోకస్ లేకపోవడం, మౌలిక వసతుల కల్పనలో ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. కార్పొరేట్ శక్తులు అయినా అంబానీ, ఆదానీలకు మేలు చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఎద్దేవా చేశారు. దేశంలో బిజెపి, తెలంగాణలో టిఆర్ఎస్ దొందూ దొందేనని అన్నారు. ఈ బడ్జెట్ తో రైతులు, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఒరిగిందేమీ లేదు నిరాశ తప్ప. రాష్ట్రానికి ఈ ఏడాది 42 వేల కోట్ల బడ్జెట్ వస్తాయని ఆశిస్తే తెలంగాణకు మొండిచెయ్యి చూపి నిరాశే మిగిల్చింది. విద్య వైద్య, రంగాల పట్ల కేంద్రానికి ఈ వివక్ష తగదు. కేంద్ర ప్రభుత్వం పై యుద్ధం ప్రకటించిన కేసీఆర్ పార్లమెంట్ బడ్జెట్ ప్రసంగాన్ని ఎంపీలతో బహిష్కరించడం తెలంగాణ ప్రజలు నమ్మడం లేదన్నారు. ఈ డ్రామాలు తెలంగాణ ప్రజలు విశ్వసించరు. ఏది ఏమైనా ఈ బడ్జెట్ వలన తెలంగాణ ప్రజల ఆశలు ఫలించలేదు. తెలంగాణ ప్రజల ఆశలు సాధించడంలో టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.

## రాజ్యాంగాన్ని మారుస్తా అనటం సరైన పద్ధతి కాదు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మాట్లాడిన టువంటి మాటలు తెలంగాణ రాష్ట్ర బహుజన సేన రాష్ట్ర కమిటీ పూర్తిగా ఖండిస్తుంది ఒక ముఖ్యమంత్రి హెూదాలో ఉన్నటువంటి కెసిఆర్ గారు రాజ్యాంగాన్ని మారుస్తాను అనడం సరైన పద్ధతి కాదు ఒకవేళ రాజ్యాంగం మీద ముఖ్యమంత్రి గారికి విరక్తి గనుక ఉంటే ఈ యొక్క భారతదేశాన్ని వదిలేసి విదేశాల్లో తెలియజేస్తున్నాము రాజ్యాంగం ద్వారా వచ్చినటువంటి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినప్పుడు ఈ రాజ్యాంగం గురించి ముఖ్యమంత్రి గారికి తెలియదా ఇలాంటి తాగుబోతు మాటలు మాట్లాడడం సరైనది కాదు భారత రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు బాగుంది అని చెప్పినప్పుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజు రాజ్యాంగంపై ప్రమాణం చేయలేదు అప్పుడు తెలియదా ఈ రాజ్యాంగం బాగాలేదని కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బహుజన సేన రాష్ట్ర కమిటీ తరఫున రాజ్యాంగం వద్దన్న ముఖ్యమంత్రిని తెలంగాణ ప్రజలు కూడా వద్దు అనుకుంటున్నారు కాబట్టి తొందరగా నువ్వు రాజీనామా చేయాలని చెప్పి కోరుకుంటున్నాము.

## మాజీ నగర పంచాయతీఉప సర్పంచ్ ఆర్యవైశ్య బిడ్డ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా వినాయకుడి గుడి దగ్గర అన్నదానం



మధిర ఫిబ్రవరి 2 ప్రజా పాలన మధిర మున్సిపాలిటీ పరిధిలో వినాయకుడు గుడి దగ్గర మాజీ పంచాయతీ ఉప సర్పంచ్ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఉప సర్పంచ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి వినాయకుడి గుడి దగ్గర మెయిన్ రోడ్ లో వినాయకుడి గుడి వద్ద అన్నదానం జరిగినది దాత డో కువర్తి సత్యం బాబు వారి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి మిత్రబృందం పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం చేయటం అన్నం పరబ్రహ్మ స్వరూపం అని వారి మిత్రబృందం పుట్టినరోజు సందర్భంగా సత్యంబాబు నిండు నూరేళ్ళు ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరగాలని వారు తెలిపారు వారి మిత్ర బంధం తో అన్నదానం ఏర్పాటు జరిగినది. ఈ కార్యక్రమములో కపిలవాయి జగన్ మోహన్ రావు ,యార్లగడ్డ నరసింహారావు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తే సహించేది లేదు



ఇబ్రహీంపట్నం పిబ్రవరి తేది 2 ప్రజాపాలన ప్రతినిధి :నిన్న కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ భారత ప్రజల ఆశాజ్యోతి భారత ప్రధానిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కే సి ఆర్ గారు వెంటనే జాతికి క్షమాపణలు చెప్పాలని అలాగే ప్రపంచం లోనే అతి పెద్ద భారత ప్రజాసామ్య రాజ్యాంగాన్ని మార్చాలని రాజ్యాంగాన్ని దాన్ని రాసిన దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ ను అవమాన పరచడమే అని దీనిని భారతీయ ఎస్సిమోర్చా తీవ్రంగా వ్యతిరేఖిస్తుందని ఇది ఏమైనప్పటికి ఆదినుండి దళిత వ్యతిరేకి అయిన కేసీఆర్ దళిత జాతికి మొత్తం క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. టి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఈ ఏడు సంవత్సరాలలో నిత్యం దళితులకు వ్యతిరేఖంగానే పని చేస్తుందని ఏనాడు అంబేద్కర్ జయంతి వర్ధంతి కి కనీసం పూల మాల వేసి నివాళులర్పించని కెసీఆర్ ఇలా మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. భారత రాజ్యాంగాన్ని అంబెడ్కర్ ను అవమాన పరిచిన కేసీఆర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## పల్లె ప్రగతితో మెరిసిన పల్లెలు

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 02 ఫిబ్రవరి ప్రజాపాలన : సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో ప్రతి పల్లెలో ప్రగతి వెల్లి విరుస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కొనియాడారు. బుధవారం మర్పల్లి మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎం.మల్లయ్య ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ కు సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభోత్సవం చేశారు. గ్రామస్తులందరూ సన్నాయి మేళంతో స్వాగతం పలికి, వికారాబాద్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యేకు బంగారం (బెల్లం) తో తులాభారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెల గ్రామాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పడుతున్న సిఎం కెసిఆర్ అని అన్నారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో గ్రామ ముఖచిత్రం మారుతుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ముప్పై లక్షల రూపాయలు, మెయిన్ రోడ్ సెంట్రల్ లైటింగ్ కు ఇరవై లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కలకోట లో కొనసాగుతున్న కరోనా నిర్ధారణ పరీక్షలు



బోనకల్ , ఫిబ్రవరి రెండు ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధిలోని కలకోట గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎన్నికల దయామణి ఆధ్వర్యంలో బుధవారం కరోనా నిర్ధారణ పరీక్షలును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయతీలోని ఇంటింటికి తిరుగుతూ కరోనా నిర్ధారణ పరీక్షలు చేస్తూ అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచనలు సలహాలు ఇస్తు, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా అందరికీ నెగిటివ్ వచ్చిందన్నారు. సిబ్బంది అనునిత్యము గ్రామపంచాయతీలో చెత్త సేకరణ నీరు పంపిణీ పరిసరాలను శుభ్రపరిచే క్రమంలో ప్రజలతో మమేకమై ఉండటంవల్ల సిబ్బందికి ముందుగా నిర్ధారణ పరీక్షలు మరొకసారి నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్లె దవాఖానా డాక్టర్ రాజేష్ తో కలిసి ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు చేస్తున్న కరోనా నిర్ధారణ పరీక్షలు పట్ల సర్పంచ్ యంగల దయామణి వారిని అభినందించారు. ప్రతిరోజు పంచాయతీ ట్రాక్టర్ ద్వారా కరోనా ప్రభలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి పంచాయితీ ట్రాక్టర్ ద్వారా ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది విజయ రత్నం, ఎమ్మెల్యే,విజయ మొదలగు వారు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## తొలిపొద్దు

పంచెల నుండి చెడ్డీలకు, నిక్కర్లకు, ఆఫారం అంగీల నుండి బుషర్టులకు మారుతూ వచ్చాము. అయితే పదో తరగతి దాకా ఎంత మొత్తుకున్నా అమ్మ ప్యాంట్లు కుట్టించలేదు. పదో తరగతిలో ఎంతో ఏడిస్తే డక్ ప్యాంటు కుట్టించింది. ఆనందంగా ఇంట్లో నడుస్తుంటే ఇల్లు ధ్వనించింది అని అనేది అమ్మ. మెల్లగా నడు దిష్టి తగుల్తుంది అని చెప్పేది.

బావి నీళ్ల, చెరువు నీళ్ల ఎన్ని కల్మషాలతో ఉండేవో తెలియదు. ఎప్పుడు కడుపు నొచ్చేది. రకరకాల విరోచనాలు పట్టుకునేవి. బరువు ఎత్తితే కడుపు నొప్పి లేచేది. నాభి పడిపోయిందని నీళ్ల చెంబుతో నాభి వద్ద కాపడం పెట్టే వాళ్లు. నాభిలో బొటన వేలు పెట్టి ఆ వేలు పైకి ఎగిరితే నాభి నాభిలో పడ్డట్టు. ఇక నొప్పి తగ్గుతుంది అనే వాళ్లు. ఆముదం నూనె పెట్టి నొప్పి వున్న చోటు నుండి నాభిలోకి గరిమనాభి చేరడానికి తీడేవాళ్లు. ఎనిమిది మూరల తాత రుమాలుతో గుంజకు ఒక కొస కట్టి నడుముకు మిగతా రుమాలు చుట్టి అటు ఇటూ తిప్పి గట్టిగా బిగించే వాళ్లు.

అలా కడుపు నొప్పి గురించి ఎన్ని తంటాలో పడే వాళ్లం. చెవుల్లోంచి అప్పుడప్పుడు చీము కారుతూ వుండేది. అందుకు గాడిద గణపత్రి ఆకు అని, గణపత్రి ఆకు అని తెచ్చి నలిచి ఆకు రసం చెవుల్లో పోసే వాళ్లు. వెల్లుల్లి, కారం కలిపి రుబ్బి చిన్న ముద్దలు చేసి అయిదారు గోళీల్లా తింటే కడుపునొప్పి తక్కువయ్యేది అనే వాళ్లు. తక్కలి ఆకు దంచి రసం తాగితే కడుపునొప్పి తగ్గుతుందనే వాళ్లు.

నా శరీరం వీటన్నిటికి ప్రయోగశాలగా మారింది. దెబ్బ తాకినప్పుడు నల్లాలం అనే ఆకు నలిచి పెట్టేవాళ్లం. అది అయోడిన్ వాసన వచ్చేది. అందులో అయోడిన్ వుంటుంది. వెంటనే నొప్పి తగ్గేది. దెబ్బ మానేది. ఊదే విజిల్‌లో ఈ నల్లాలం చెట్టు పువ్వులను వేసే వాళ్లం. అది విజిల్‌ని చక్కగా పలికించేది.

మేము దసరా సంక్రాంతి వేసవి సెలవుల్లో వ్యవసాయ పనులకు, కూలికి వెళ్ళి ధాన్యం, నగదు సంపాదించడం, దసరా సెలవుల్లో మొక్కజొన్న కంకులు విరవడం, బూరు తీయడం. తద్వారా రోజుకు మూడు కిలోల నుండి అయిదు కిలోల దాకా మక్క కంకులు కూలీగా సంపాదించడం, పల్లికాయ (వేరుశెనగ) పీకి దూసినందుకు ఆరవ వంతు, అయిదవ వంతు పల్లికాయలు కూలిగా సంపాదించడం, సంక్రాంతి సెలవుల్లో అనపకాయ దుయ్యడం, మిరపనారు పెరగడానికి మక్క కొయ్యకాళ్లు పీకడం చేసేవాళ్ళం.

వేసవి సెలవుల్లో పసుపులో, మక్క పెరళ్లలో కొయ్యకాళ్లు పీకడం ద్వారా సంపాదించడం ఎంతో సంతోషంగా వుండేది. పొయ్యిలోకి కట్టెల కోసం సారంగపూర్ రూట్లో అడవిలో చిన్న చిన్న ఎండిన కట్టెలు తీసుకురావడం. తాటిమట్టలు, తాటి మంజుబ్రలు, ఎండు పిడకలు, పచ్చిపేడ సేకరించడం, వరి ఊక కలిపి పిడకలు చేయడం ఒక ఆటలాగా సంతోషంగా వుండేది.

ఇంటికి చుట్టాలు వచ్చినప్పుడు అరటి పండ్లు కొనుక్కొని వచ్చే వాళ్లు. ఎదురు వెళ్లి కాళ్లల్లో చేరే వాళ్లం. వాళ్లు ఆత్మీయంగా బుగ్గలు పునికే వాళ్లు. అప్పటి పద్ధతిలో ఇప్పుడు పిల్లలకు పళ్లు తీసుకెళ్లడం లేదు. దాంతో ఇంటికి వచ్చే వాళ్లకు, మాకు ఏం సంబంధం అన్నట్టు పిల్లలు చూస్తుంటారు. పలకరించరు. వరసలు చెబితే యాంత్రికంగా విని మరిచిపోతారు.

చిన్న అరటిపండు ఎన్ని ఆత్మీయతలను, అనుబంధాలను సృష్టించేదో అప్పుడు రూపాయికి డజను అరటి పండ్లు వుండేవి. ధర తగ్గించి అడిగితే ఎన్నడన్నా కొన్న మొఖమేనా అని తిట్టే వాళ్లు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ఇటిక్యాల గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో



రాయికల్ , ఫిబ్రవరి 2 (ప్రజా పాలన ప్రతినిధి ):రాయికల్ మండలం లోని ఇటిక్యాల గ్రామంలో గల జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న నర్సరీ ని రాయికల్ మండల ప్రజా పరిషత్ అధికారి సందర్శించారు .నర్సరీలో పెరుగుతున్న మొక్కల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లో గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, కార్యదర్శి పాల్గొన్నారు.

## స్వాతంత్ర భారతంలో ఆత్మనిర్భర్ ఆర్థిక వ్యవస్థ బడ్జెట్ ఒక గొప్ప మలుపు : బీజేపీ యువనేత బీపీ నాయక్



బోనకల్ ,ఫిబ్రవరి 2 ప్రజాపాలన ప్రతినిధి:ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిర్వహించిన ఆత్మనిర్భర్ ఆర్థిక వ్యవస్థ బడ్జెట్ 2022 సమావేశంలో పాల్గొన్న బీజేపీ యువనేత ఎన్నారై బీపీ నాయక్ అన్నారు. అనంతరం బీపీ నాయక్ మాట్లాడుతూ భారతదేశం ఈ శతాబ్దంలోనే అత్యంత మహమ్మారితో పోరాటం చేస్తుందని, కరోనా తర్వాత ప్రపంచ స్వరూపం మారబోతుందని అందుకు తగ్గట్లుగానే ప్రపంచంలో భారతదేశం ఆర్థిక పరిపుష్టిత 2లక్షల 30 వేల కోట్ల రూపాయలతో సాధించాలనే కోణంలో ఈ బడ్జెట్ ను తయారు చేశారని, ఈ బడ్జెట్ భారత ఆర్థిక వ్యవస్థలో ఒక్క ముఖ్యమైన మలుపు లాంటిదని, భారత్ వివిధ రంగాలలో స్వావలంబన సాధించాలని దేశంలో ఉన్న నిరుపేదలు, పేదలు మరియు మధ్యతరగతి వారికి, నిరుద్యోగులకు, యువతకు చేయూత నిచ్చే విధంగా బడ్జెట్ ను తయారు చేశారని, ఎన్నో గుణాత్మక మార్పుల ద్వారా భారత వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడేలా, రైతులకు ఎన్నో విధాలుగా మేలు చేసేలా చర్యలు తీసుకున్నారని,80 లక్షల కుటుంబాలకు పక్కా నివాస గృహాలు నిర్మించేలా 9 కోట్ల కుటుంబాలకు నీటి కొళాయి కనెక్షన్ ఇచ్చే విధంగా, 4 కోట్ల కుటుంబాలకు త్రాగునీటి సరఫరా అయ్యే విధంగా ప్రణాళికలు రచించారని, సరిహద్దు గ్రామాలను వైబ్రాంట్ విలేజస్ గా మార్చి యువతలో దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలు, ఆ గ్రామాలను పర్యాటక ప్రాంతంగా మార్చే ప్రణాళికలు సిద్ధం చేశారని వివరించారు. దేశంలోనే మొదటిసారిగా నేషనల్ ఫార్మింగ్ కారిడార్ ప్రారంభించి ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం, రైతులకు సోలార్ పంపులు, విత్తన సబ్సిడీలు, మద్దతు ధర పెంచే విధంగా చర్యలు తీసుకున్నారని నరేంద్ర మోడీ ద్వారా బీపీ నాయక్ వివరించారు.

## సామాన్య ప్రజలకు ఉపయోగం లేని కేంద్ర బడ్జెట్: జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు



బోనకల్,ఫిబ్రవరి02 ప్రజా పాలన ప్రతినిధి: సోమవారం పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బోనకల్ మండల జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు తన స్పందనను వెల్లడించారు.మోదీ ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ శూన్యమని మండిపడ్డారు.ఈ బడ్జెట్‌లో ప్రత్యేకించి ఏ ఒక్క వర్గానికి మేలు చేకూర్చేలా లేదన్నారు.భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ బడ్జెట్ జీరో బడ్జెట్ అని పిలిచారు. జీతభత్యాలు,మధ్యతరగతి పేదలు,యువత, రైతులకు ఈ బడ్జెట్‌లో ఎలాంటి ఉపశమనం దొరకలేదని సుధీర్ బాబు విమర్శించారు.పన్నుల వసూళ్ల భారంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,అయితే పన్నుల వసూళ్లపై మోదీ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ప్రజల బాధలపై లేదని సుధీర్ బాబు అభిప్రాయపడ్డారు.ఏడేళ్ల తర్వాత కూడా రాబోయే 25 ఏళ్లకు తప్పుడు కలలు చూపిస్తున్నారని, మూడేళ్లలో 4 కోట్ల ఇళ్లు నిర్మిస్తామని గతంలో హామీలు ఇచ్చారని వాటిని తుంగలో తొక్కి,మళ్ళీ ఇప్పుడు చెప్తున్న హామీలు నమ్మశక్యంగా లేవని అన్నారు.పేద ప్రజలకు ఈ బడ్జెట్ వల్ల ఒరిగేది ఏమిలేదని అన్నారు.ఇది ఇలా ఉండగా కేంద్ర బడ్జెట్ పై స్పందిస్తూ భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ సోమవారం సీఎం కేసీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడిన తీరును ఆయన తప్పుబట్టారు,అంబెద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడుతున్న కేసీఆర్ తనకి,తన కుటుంబానికి వచ్చిన పదవులు అంబెద్కర్,రాజ్యాంగం ద్వారా మాత్రమే వచ్చాయని గుర్తు ఉంచుకోవాలని,రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ కి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని,మారాల్సింది రాజ్యాంగ కాదని,మోసపూరిత,అసత్య హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కేసీఆర్ మారాలని,కేసీఆర్ బీజేపీతో గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ చేస్తూ తోడు దొంగలు దేశాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు.ప్రజలు ఇలాంటి మోసపూరిత ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు.

## అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రజా పాలన న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లోని సురభి కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను జీహెచ్ ఎంసీ జలమండలి సిబ్బంది తో కలిసి కార్పొరేటర్ స్వయంగా పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న సి.సి రోడ్డు నాణ్యవంతం గా ఉండాలని త్వరగా పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మురుగు కాలువల పూడికతీత పనులను సమీక్షించారు. అంతేకాకుండా రాబోయే వర్షాకాలంలో కాలనీలు ముంపుకు గురికాకుండా సంబంధిత అధికారులతో కలిసి ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ముందస్తుగా యుజీడి పైపు లైను పనులు మరియు మురుగు కాలువల పూడికతీత పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలకు కేర్ టేకర్ ఉద్యోగం కు దరఖాస్తు

**ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్**



వెల్గటూర్, ఫిబ్రవరి 02 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం కుమ్మరి పల్లి ఆదర్శ పాఠశాలకు అనుబంధంగా నిర్వహించు బాలికల వసతి గృహంలో కేర్ టేకర్ ఉద్యోగం ఖాళీగా ఉందని ఇందుకోసం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు పాఠశాల ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ బుధవారం రోజు ఒక ప్రకటనలో తెలియజేశారు. కేర్ టేకర్ ఈ ఉద్యోగం కోసం మహిళ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఏదైనా డిగ్రీ తో పాటు బీ.ఈ.డీ లేదా డి.ఎడ్ కలిగి ఉండాలి 25 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి అదేవిధంగా ఎస్.సి, ఎస్.టి, బి.సి అభ్యర్థులకు ఐదు సంవత్సరముల వేలుసుబాటు ఉంటుందని ఆయన తెలిపారు. అనుభవం మరియు కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల తొమ్మిదో తేదీ లోపు పాఠశాల యందు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలియజేశారు.

## భారత రాజ్యాంగంపై విషం కక్కేందుకు ఏకమవుతున్న కుట్రదారులు

**ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆరోపణ**



కోరుట్ల, ఫిబ్రవరి 02 (ప్రజాపాలన ప్రతినిధి):భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని విషం కక్కేందుకు ఏకమవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభ్యుత్వాల పోకడ చూస్తుంటే మతోన్మాదశక్తుల చేతిలో రాజకీయ నాయకులు కీలుబోమ్మలుగా మారి కుట్రలు పన్నుతున్నారని అది దేశంలో,రాష్ట్రంలో చాలా స్పష్టంగా కనిపిస్తోందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆరోపించారు. బుధవారం కోరుట్లలోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ మహానుభావుడు బాబాసాహేబ్ బి ఆర్ అంబేద్కర్ దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగంలో సమానత్వ స్వేచ్ఛ, హక్కులు కల్పించాడని వ్యవస్థలన్నింటికి మూలకారణమైన రాజ్యాంగం ప్రమాదంలో వుందని దాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై దళిత బహుజనలమైన మనందరిపై వుందని రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలనే ఎంతటి శక్తులనైన ఎదుర్కొవలని, చిన్న రాష్ట్రాల అవశ్యకతకై అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ సిద్ధించిందన్న కేసీఆర్ ఈరోజు రాజ్యాంగాన్ని ప్రక్షాళన చేయలంటున్నారంటే ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేట భాస్కర్ పేర్కొన్నారు. ఇకనైన తన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలని సూచించారు.

## తెలంగాణ ఈజీఎస్ ఇంజనీర్ల డైరీ ఆవిష్కరణ చేసిన పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి





హైదరాబాద్ 2 ఫిబ్రవరి ప్రజాపాలన:తెలంగాణ ఉపాధి హామీ పథకం (ఎంప్లాయ్ మెంట్ గ్యారంటీ స్కీం) ఈజీఎస్ ఇంజనీర్ల సంఘం డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖా మాత్యులు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 17వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఈజీఎస్ ఇంజనీర్ల సంఘం డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఈజీఎస్ ఇంజనీర్ల సంఘం డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈజిఎస్ ఇంజనీర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.ఉదయ్ కుమార్ తో పాటు ఇ.సి. తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ గవర్నర్ కొంపల్లి ప్రభాకర్ భువనగిరి లో అధికారిక పర్యటన



యాదాద్రి భువనగిరి జిల్లా 2 ఫిబ్రవరి ప్రజాపాలన ప్రతినిధి:రోటరీ క్లబ్ గవర్నర్ కొంపల్లి ప్రభాకర్ గవర్నర్ (3150) మంగళవారం నాడు భువనగిరి కి అధికారిక పర్యటనలో భాగంగా విచ్చేసారు. ఈ సందర్భంగా కొంపల్లి ప్రభాకర్ గవర్నర్ (3150) కు భువనగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి మరియు రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

## గ్రామ ఉప సర్పంచ్ ఎంపీటీసీ గ్రామ సెక్రటరీ కి గ్రామస్తులు వినతి పత్రం



ఇబ్రహీంపట్నం పిబ్రవరి తేదీ 2 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం పరిధిలో కొత్తపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు ఉప సర్పంచ్ జగన్ ఎంపీటీసీ సుమ తమ్మా లోహిత్ రెడ్డి సెక్రెటరీ వేణు గారిని కలిసి వినతిపత్రం అందజేశారు కొత్త పల్లి గ్రామంలో గ్రామ సమీపంలో ఉన్న కంపెనీ దుర్వాసన రావడం తోటి ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదు చేయగా గ్రామంలో కంపెనీ దుర్వాసన రావడంతో పిల్లలు అనారోగ్యానికి గురయ్యారు ఒక్క రోగాల బారిన గ్రామ ప్రజలు పడుతున్న వ్యవసాయ రైతులు పొలానికి పోకుండా దుర్వాసనతో ఇబ్బంది పడుతుంనారు అట్టి కంపెనీని రాత్రి పూట దుర్వాసన రావడంతోగ్రామ ప్రజలు కంపెనీని మూసివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో పి నరసింహ, వార్డు మెంబర్ శ్రీనివాస్ గౌడ్, అండ్డేకార్ పరమేష్, మాధవ రెడ్డి, కాశ కృష్ణయ్య, వెంకటాచారి, రవీంద్ర , యాదగిరి, వెంకటేష్, గణేష్, , తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ 22వ డివిజన్లో రూ 6 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవం



మేడిపల్లి, ఫిబ్రవరి 2 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్ న్యూహేమ నగర్లో రూ 6 లక్షల వ్యయంతో అండర్ డ్రైనేజ్ పనులను స్థానిక కార్పొరేటర్ దొంతరబోయిన మహేశ్వరి కృపసాగర్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేశ్వరి కృప సాగర్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్ను దశలవారీగా అభివృద్ధి చేస్తూ, డివిజన్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు దొంతర బోయిన కృపసాగర్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు బొమ్మక్ బాలయ్య, 22వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పొకల రవీందర్ ముదిరాజ్, 10వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెల్లంకి శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షుడు జగన్ ముదిరాజు, న్యూహేమ నగర్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు అలాగే కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



# విశాల్ ఈ సారైనా మ్యాజిక్ చేస్తాడా?




విశాల్ గత కొంత కాలంగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలని తెలుగు తమిళ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. కానీ ఆశించిన స్థాయి సక్సెస్ లని మాత్రం సొంతం చేసుకోలేకపోతున్నారు. గత మూడేళ్లుగా వరుసగా విశాల్ నటించిన ఐదు చిత్రాలు విడుదలయ్యాయి. కానీ అందులో ఏ సినిమా కూడా తను ఆశించిన స్థాయిలో సక్సెస్ని అందించలేకపోయింది. ఒక సారి కథ ఇబ్బందిగా మారితే మరోసారి దర్శకుడు తీసిన విధానం బాగా లేకపోవడంతో విశాల్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆకట్టుకోలేకపోయాయి. దీంతో ఈ దఫా ఖచ్చితంగా హిట్ ని తన ఖాతాలో వేసుకోవాలనే పట్టుదలతో వున్నాడు విశాల్. తను నటించిన తాజా చిత్రం సామాన్యుడు నాట్ ఏ కామన్ మెన్ అని ట్యాగ్ లైన్. తు పా శరవణన్ దర్శకత్వం వహించారు. తమిళంలో వీరమాయే వాడై సూడుమ్ అనే పేరుతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 4న ఒకేసారి తెలుగు తమిళ భాషల్లో థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. మర్డర్ మిస్టరీ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ మూవీ సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. యు/ ఏ సర్టిఫికెట్ లభించింది. వాస్తవికతకు అద్దంపడుతూ ఓ సామాన్యుడు అసాంఘిక శక్తులపై చేసే సమరంగా ఈ మూవీని రూపొందించారు. డింపుల్ హయాతీ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రాన్ని మల్లిక్ స్ట్రీమ్స్ కార్పొరేషన్ తో కలిసి విశాల్ ఫిల్మ్ ఫ్యాక్టరీపై హీరో విశాల్ నిర్మించారు. ఇందులో విశాల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా నటించారు. యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ మూవీకి సంబంధించి 2.35 నిమిషాల నిడివిగల స్నీక్ పీక్ ని ఇటీవల విడుదల చేశారు. ఇందులో ఓ హోటల్ లో జరిగే ఫైట్ ని పూర్తిగా చూపించి సినిమాపై ఆసక్తిని రేకెత్తించారు. చాలా రోజుల తరువాత విశాల్ చాలా కేర్ తీసుకుని ప్రమాదాలని సైతం లెక్కచేయకుండా ఈ చిత్రం కోసం రిస్క్ చేశారు. ఇటీవల రిలీజ్ చేసిన స్నీక్ పీక్ లోని చూపించిన హోటల్ ఫైట్ లో విశాల్ పై బాటిల్స్ విసరడం వల్ల గాయాలయ్యాయి. అయినా సరే గాయాలని లెక్కచేయకుండా ఈ మూవీని విశాల్ పూర్తి చేశాడు. దీంతో ఈ మూవీపై విశాల్ భారీ అంచనాలు పెట్టుకున్నారని ఈ చిత్రంతో మళ్లీ తెలుగు తమిళ భాషల్లో సక్సెస్ ల బాట పట్టాలని ప్రయత్నాలు చేస్తున్నట్టుగా స్పష్టమవుతోంది. అయితే విశాల్ నమ్మకాన్ని సామాన్యుడు ఎంత వరకు నిజం చేస్తారన్నది తెలియాలంటే ఈ నెల 4 వరు వేచి చూడాల్సిందే. ఈ సినిమా గురించి తెలిసిన వాళ్లంతా వివాల్ ఈ సారైనా మ్యాజిక్ చేసి సక్సెస్ బాట పడతాడా? అని ఇండస్ట్రీ వర్గాలు ఆరాతీస్తున్నాయి.

## యూత్ కి కిక్కిచ్చేలా "డీజే టిల్లు" క్రేజీ ట్రైలర్.!

ఇప్పుడు మన టాలీవుడ్ నుంచి రిలీజ్ కి రెడీ అవుతున్న లేటెస్ట్ చిత్రాల్లో యంగ్ హీరో హీరోయిన్స్ సిద్ధూ జొన్నలగడ్డ మరియు నేహా శెట్టి లు నటించిన చిత్రం "డీజే టిల్లు" కూడా ఒకటి. దర్శకుడు విమల్ కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం మొదటి నుంచి యూత్ నే టార్గెట్ చేసినట్టుగా అనిపిస్తూ వచ్చింది. మరి ఇప్పుడు లేటెస్ట్ గా వచ్చిన ట్రైలర్ చూస్తే మాత్రం ఈ సినిమా పక్కాగా యూత్ ఎంటర్టైనర్ గా నిలుస్తుంది అనిపిస్తుంది. ట్రైలర్ స్టార్టింగ్ నుంచి కూడా మంచి ఎంటర్టైన్మెంట్ యూత్ కి మంచి రొమాన్స్ ఎలిమెంట్స్ కోరుకునే వారిని ఆకట్టుకునే సినిమాల నిలుస్తుంది అనిపిస్తుంది. మరి సిద్ధూ పెర్ఫామెన్స్ కానీ టిల్లు గా తన యాటిట్యూడ్ కానీ చాలా కొత్తగా సాలిడ్ గా ఉన్నాయని చెప్పాలి. మరి సినిమాలో హీరోయిన్ నేహా శెట్టి రోల్ ని ఇంకా బాగా చూపిస్తారేమో కానీ ఈ ట్రైలర్ లో మాత్రం తన గ్లామ్ షో తో నింపేశారు. ఇంకా సిద్ధూ మరియు తనకి మధ్య సీన్స్ అయితే మరింత ఫన్ అండ్ ఇంట్రెస్టింగ్ గా ఉన్నాయని చెప్పాలి. వీటితో పాటు డైలాగ్స్ కూడా కొన్ని ఎబ్బెట్టుగానే ఉన్నా యూత్ లో క్రేజీ రెస్పాన్స్ ని తెచ్చుకునే అవకాశం ఉంది. ఇంకా రామ్ మిర్యాల సంగీతం ఈ ట్రైలర్ లో మాంచి ట్రెండీగా ఉంది. ఓవరాల్ గా అయితే టిల్లు మాస్ డీజే కి మరియు సితార ఎంటర్టైన్మెంట్స్ కి హిట్ షేడ్స్ కనిపిస్తున్నాయి. మరి ఈ ఫిబ్రవరిలో వచ్చే సినిమాకి ఆడియెన్స్ ఎలాంటి రెస్పాన్స్ ని అందిస్తారో చూడాలి.

# రాజమౌళి స్ట్రాటజీని ఫాలో అవ్వని 'రాధేశ్యామ్'..!




కరోనా థర్డ్ వేవ్ ప్రభావం మెల్ల మెల్లగా తగ్గుతోంది. పరిస్థితులు మెరుగుపడుతుండటంతో వచ్చే వారం నుంచే సాధారణ వాతావరణం నెలకొననుందని అందరూ భావిస్తున్నారు. దీంతో ఇటీవల కాలంలో వాయిదా పడిన పెద్ద సినిమాలన్నీ వరుసగా విడుదల తేదీలను ఖరారు చేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా రెండు రిలీజ్ డేట్స్ మీద రెండు ఖర్చీఫ్స్ అనే కొత్త సంస్కృతికి తెర లేపారు. 'ఆర్.ఆర్.ఆర్' చిత్రాన్ని మార్చి 18న లేదా ఏప్రిల్ 28న విడుదల చేస్తామని ప్రకటించిన మేకర్స్.. చివరకు కొత్త రిలీజ్ డేట్ మార్చి 25 ఫిక్స్ చేసుకున్నారు. 'భీమ్లా నాయక్' చిత్రాన్ని పరిస్థితులను బట్టి ఫిబ్రవరి 25న లేదా ఏప్రిల్ 1న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని మేకర్స్ ప్రకటించారు. ఇదే క్రమంలో 'గని' సినిమాకి ఫిబ్రవరి 25 లేదా మార్చి 4 అంటూ రెండు రిలీజ్ డేట్స్ అనౌన్స్ చేశారు. 'రామారావు ఆన్ డ్యూటీ' చిత్రాన్ని మార్చి 25న లేదా ఏప్రిల్ 25న విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. ఇలా రెండు తేదీలను బ్లాక్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీలో ఆనవాయితీ అయిపోయింది. కరోనా నేపథ్యంలో పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటాయో.. మిగతా సినిమా ఎప్పుడు వస్తాయో తెలియక మేకర్స్ అందరూ ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నారని తెలుస్తోంది. కానీ 'రాధేశ్యామ్' మేకర్స్ మాత్రం సింగిల్ రిలీజ్ డేట్ మీదనే ఉన్నారు. యగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన పాన్ ఇండియా 'రాధే శ్యామ్' చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా మార్చి11వ తేదీన అత్యంత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. తెలుగుతో పాటు తమిళం మలయాళం కన్నడ హిందీ భాషల్లో ఈ మూవీ విడుదల కానుంది. రాజమౌళి ప్రారంభించిన రెండు తేదీల పద్ధతిని ఫాలో అవ్వకుండా.. ఒకే డేట్ ని ఫిక్స్ చేసుకున్నారు. కాగా రాధాకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన 'రాధే శ్యామ్' చిత్రంలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటించింది. రెబల్ స్టార్ కృష్ణంరాజు కీలక పాత్రలో కనిపించనున్నారు. దాదాపు రూ. 350 కోట్ల బడ్జెట్ తో యూరప్ నేపథ్యంలో పీరియాడిక్ లవ్ స్టోరీగా ఈ సినిమాని ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. గోపీకృష్ణ మూవీస్ - టీ సిరీస్ సంస్థలతో కలిసి యూవీ క్రియేషన్స్ వారు ఈ పాన్ ఇండియా మూవీని నిర్మించారు.

# మంచు వారి సినిమా డేట్ కూడా ఇచ్చేశారు




కరోనా థర్డ్ వేవ్ కారణంగా వాయిదా పడ్డ సినిమాలు మరియు ముందే ఈ సమ్మర్ లో విడుదల అవ్వాలి అనుకున్న సినిమాల ఇలా చాలా బ్యాక్ టు బ్యాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దంగా ఉన్నాయి. కరోనా ప్రభావం తగ్గిన నేపథ్యంలో ఈ నెల నుండి విడుదల తేదీల హడావుడి కనిపిస్తుంది. పెద్ద సినిమాలు.. బడా హీరోల సినిమాలు.. వందల కోట్ల బడ్జెట్ తో రూపొందిన సినిమాలు చాలా ఉన్నాయి కనుక క్లాష్ కాకుండా ముందు జాగ్రత్తతో నిర్మాతలు మాట్లాడుకుని అందరి ఒప్పందంతో విడుదల తేదీలు నిర్ణయించుకున్నారు. ఈ ఫిబ్రవరి మొదలుకుని ఏప్రిల్ మరియు మే నెల వరకు వరుసగా సినిమాల విడుదల కు ఆయా సినిమాల నిర్మాతలు ఒక ఒప్పందంకు వచ్చారు. అందులో భాగంగా మంచు వారి సినిమా విడుదల తేదీని కూడా ప్రకటించారు. పెద్ద సినిమాల విడుదల హడావుడి మొదలు కాకుండానే ఈ నెలలోనే మంచు మోహన్ బాబు నటించిన 'సన్నాఫ్ ఇండియా' విడుదల కాబోతుంది. ఈనెల 18న థియేటర్ల ద్వారా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని విడుదల చేయేబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మోహన్ బాబు చాలా కాలం తర్వాత ప్రధాన పాత్రలో నటించిన సినిమా అవ్వడంతో అభిమానుల్లో మరియు ప్రేక్షకుల్లో మాత్రమే కాకుండా ఇండస్ట్రీ వర్గాల్లో మరియు మీడియా సర్కిల్స్ లో కూడా అంచనాలు మరియు ఆసక్తి కనిపిస్తుంది. మోహన్ బాబు లుక్ ఇప్పటికే అభిమానులకు నచ్చింది. తప్పకుండా మోహన్ బాబుకు ఈ సినిమా మరో మంచి సినిమా గా నిలుస్తుందనే నమ్మకం ను వ్యక్తం చేస్తున్నారు. సన్నాఫ్ ఇండియా టైటిల్ ను చూస్తుంటేనే ఇది ఒక దేశ భక్తిని కలిగించే సినిమా అనిపిస్తుంది. కనుక కంటెంట్ కాస్త బాగుంటే ఖచ్చితంగా ప్రేక్షకులు దేశ భక్తితో థియేటర్లకు క్యూ కడుతారనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు. మోహన్ బాబు తో ఈ సినిమా ను స్వయంగా ఆయన తనయుడు మంచు విష్ణు తన 24 ఫ్రేమ్స్ బ్యానర్ లో నిర్మించాడు. డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా కు ఇళయరాజా అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. తప్పకుండా ఈ సినిమా పాటలు మరియు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని చెబుతున్నారు. ఇప్పటికే విడుదల అయిన సన్నాఫ్ ఇండియా పాటలు ప్రేక్షకుల్లో సినిమాపై ఆసక్తిని పెంచేవిధంగా ఉన్నాయి అంటూ అభిమానులు చర్చించుకుంటున్నారు.

# ఫైర్ బ్రాండ్ హోస్ట్ గా హాట్ రియాల్టీ షో



బాలీవుడ్ మొదలుకుని టాలీవుడ్ వరకు ఎంతో మంది హీరోలు మరియు హీరోయిన్స్ బుల్లి తెరపై సందడి చేస్తూ ఉన్నారు. బిగ్ బాస్ కోసం సల్మాన్ ఖాన్.. కేబీసీ కోసం అమితాబ్.. టాక్ షో ల కోసం పలువురు బాలీవుడ్ స్టార్స్ మరియు ఫిల్మ్ మేకర్స్ హోస్ట్ లుగా వ్యవహరిస్తున్న విషయం తెల్సిందే. ఇప్పటికే బాలీవుడ్ కు చెందిన పలువురు హీరోయిన్స్ హోస్ట్ లుగా మారారు. ఇప్పుడు ఆ జాబితాలో ఫైర్ బ్రాండ్ హాట్ బ్యూటీ కంగనా రనౌత్ నిలువబోతుంది. సహజంగానే ఆమె మాట్లాడితే ఫైర్ అన్నట్లుగా ఉంటుంది. ఆమె ప్రతి విషయంలో కూడా మొహమాటం లేకుండా తన అభిప్రాయంను చెబుతూ చాలా మంది మనసులు నొప్పిస్తూ ఉంటుంది. ఇక రియాల్టీ షో కు ఆమె హోస్ట్ అయితే ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే షో పై జనాల్లో ఆసక్తి కలుగుతుంది అనడంలో సందేహం లేదు. కంగనా రనౌత్ తో ప్రముఖ ఫిల్మ్ మేకర్ కమ్ టీవీ షో మేకర్ ఏక్తా కపూర్ ఈ రియాల్టీ షో ను ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. మొత్తం 15 మంది కంటెస్టెంట్స్ తో ఈ షో ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. హాట్ ముద్దుగుమ్మలు పూనం పాండే వంటి వారు ఈ షో కు ప్రధాన ఆకర్షణగా నిలుస్తారని అంటున్నారు. షో ఫార్మట్ ఎలా ఉంటుంది అనేది ఇంకా క్లారిటీ రాలేదు. కాని అమెరికన్ ప్రముఖ టీవీ షో అయిన టెంప్టేషన్ ద్వీపం తరహా లో ఈ షో ఉంటుందని హిందీ బుల్లి తెర వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. అయితే ఆ షో మరీ బోల్డ్ గా ఇండియన్ ప్రేక్షకుల అభిరుచికి దూరంగా.. కాస్త ఎబ్బెట్టుగా ఉంటుంది. అందుకే ఆ థీమ్ తీసుకుని ఇండియన్ ప్రేక్షకుల అభిరుచికి మరియు ఆసక్తికి తగ్గట్లుగా షో ను డిజైన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. కంటెస్టెంట్స్ తో కంగనా చాలా ఫైర్ అయ్యే విధంగా ఈ షో ఉంటుందని కూడా సమాచారం అందుతోంది. హీరోయిన్ గా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడంతో పాటు తన మణికర్ణిక బ్యానర్ లో కూడా బయట సినిమాలను నిర్మిస్తున్న కంగనా రనౌత్ ఇతర స్టార్స్ కు తాను ఏమీ తక్కువ కాదు అని నిరూపించుకునేందుకు గాను ఈ టీవీ రియాల్టీ షో ను చేస్తున్నట్లుగా తెలుస్తోంది. హీరోలుగా మరియు హీరోయిన్స్ గా కంటే కొందరికి ఇలా రియాల్టీ షో ల ద్వారా హోస్టింగ్ చేయడంతో భారీ గుర్తింపు దక్కింది. అందుకే కంగనా రనౌత్ ఈ షో ను చేసేందుకు సిద్దం అయినట్లుగా సమాచారం అందుతోంది. ఇప్పటి వరకు ఏక్తా కపూర్ రియాల్టీ షో లు మరియు టీవీ షో లు అన్ని కూడా చాలా బోల్డ్ గా మరో రేంజ్ అన్నట్లుగా ఉన్నాయి. కనుక ఖచ్చితంగా కంగనా చేయబోతున్న ఈ షో కూడా మరో లెవల్ ఎంటర్ టైన్మెంట్ ను ఇవ్వడం మాత్రమే కాకుండా మరో లెవల్ బోల్డ్ కంటెంట్ ను ప్రేక్షకులకు అందించే అవకాశం ఉందని అంటున్నారు. ఈ షో ను అత్యంత ఆసక్తికరంగా నిర్వహించేందుకు క్రియేటివ్ టీమ్ ప్రస్తుతం ప్లాన్ చేస్తుందట. షో కు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. ఈ నెలలోనే షో షూటింగ్ ప్రారంభించి మూడు నెలల పాటు షూట్ చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. దాదాపుగా నాలుగు నుండి అయిదు నెలల పాటు ఈ షో ను టెలికాస్ట్ చేయబోతున్నారు. ఏక్తా కపూర్ కు చెందిన ఓటీటీ లో కూడా ఈ షో ను స్ట్రీమింగ్ చేయబోతున్నారట.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989